■ Bashyam Vuda L.P.NO : 54 Akkivaram Jn. Near Tagarapuvalasa beside NH-5 Gated. Com. Fully. Developed. 90, 167, 200, sq. (No-Brokers) 95427 33399. [V- 599932]

■ 5 లక్షలకే ఇంటి స్థలం. Vuda Approved 100 Acres Gated Community Layout LIG, MIG, HIG, House Plots Near Thagarapuvalasa Ph : 94937 07594 [V- 680438]

■ DTCP అప్రూవ్డ్ లేఅవుట్ NH-5 Nr.బై సవరవల్లి విలేజ్. ప్లాట్స్ అమ్మకమునకు అతి తక్కువ ధరకే కలవు. ✆ 94939 41216 [V- 599941]

■ విశాఖపట్నంలో వుడా ఇంటి స్థలం LP Noతో అతి తక్కువ ధరకే లభించును. సంప్రదించండి: 80746 58161 [V- 5453]

■ అక్కయ్యపాలెం రామచంద్రానగర్ (80 ఫీట్ రోడ్) 30 గజాలు స్థలం వెంటనే అమ్మబడును. (No Brokers) ✆ 90524 63962 [V- 614]

■ గల్లవానిపాలెం (అగనంపూడి) RTO ఆఫీసు ఎదురుగా నూతనంగా నిర్మించిన జూనియర్ కాలేజి వెనుకవైపున 106.6 చ।।గ।। స్థలము అమ్మకమునకు కలదు. ✆ 93962 88008 [V- 315]

■ 4 లక్షలకే VUDA ఇంటి స్థలం కొత్త వలస గోల్డ్ స్టార్ జంక్షన్ దగ్గర్లో సొంతం చేసుకొని మీ కల నిజం చేసుకోండి. ✆ 97035 14847, 95027 20094 [V- 1531]

■ కొత్తవలస ఏరియాలో ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో అతితక్కువ రేటుకే సైట్లు అమ్మబడును. మరియు 18 లక్షలకే ఇండిపెండెంట్ ఇల్లులు కలవు. ఫోన్ : 94945 13707. [V- 5448]

■ No Brokers direct Contact on: 70936 47691. E/F in front of Park 200 Sqyds. VUDA Approved gated Community, Kothavalasa. [V- 1514]

■ 289 sq. yds Vuda Layout, west Facing with 40 ft. Road @ Subha Gruha, Phase-2, Nr.Neellakundila Jn., Opp.Ravi Raja Petrol Bunk is for Sale. Contact : 99597 21110 [V- 5437]

■ ఉడా & SBI APP. రత్నగిరి హిల్స్ అనకాపల్లి AMAL కాలేజి దగ్గర అ॥ సౌ॥తో Plots అమ్మకం. 166 గ॥ ఇల్లు 30 లక్షలు, 90 గ॥ ఇల్లు 22 లక్షలు & 2 BHK అపార్ట్‌మెంట్ 20 లక్షలు. ఫోన్: 94417 49359, 83175 60983. [V- 611]

■ భోగాపురం ఎయిర్‌పోర్ట్‌హైవేకు ఆనుకుని మరియు బీచ్ రిసార్ట్స్ ఉడా వెంచర్స్ గజం: 8000/- విజయనగరంలో 4000/- (లోన్ సదుపాయం కలదు) C:7997911911, 7799334841 [S - 614925]

FLAT FOR SALE



■ 3 BHK 1400 sft Delux Flat for Sale at Sivasakthinagar near by Kommadhi Junction (Shortly Ready to Occupy) Ph : 98484 92948 [V- 883714]

■ Flat for sale at Chinamusidi wada, Near Saradapeetam. 900 Sft S/N Facing. ✆ 79975 52999, 80740 10807 [V- 617889]

■ Group House 2 BHK N/F Registerd New Construction. Rs.23Lakhs Nr. Pinnacle Hospital, Aarilova. 2 Wheel Park Only. Ph : 99669 11795, 75692 45505 [V- 617869]

■ 910 sft 2 BHK Flat with bike & Car Parking at Gopalapatnam. Main Road Sukanya Theatre back side for Sale. Cont : 92905 80031 [V- 688814]

■ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో 850 Sft కల్గిన గ్రూప్ హౌస్ సెలార్ E/F ఫ్లాట్ అమ్మకంనకు కలదు (డైరెక్ట్ ఓనర్) లోన్ సదుపాయం కలదు. వుడా కాలనీ, మధురవాడ. ✆ 95331 66754, 98481 40779 [V- 599976]

■ 3BHK Delux Flat for sale. Ready to occupied, 1282 Sft, Third Floor, South Facing, Near NRI Hospital, Seethammadhara. ✆ 74160 44424 [V- 617831]

■ 2BHK 945 Sft Deluxe Flats for sale. Ready to occupy at Krishnarayapuram. ✆ 99499 43743, 94402 21200 [V- 933]

■ Branded New Deluxe Flats at Srinivasanagar, Akkayyapalem, 1350 Sft, 3B/R, 950 Sft 2B/R with all amenities. ✆ 99492 92699, 99899 66339 [V- 5447]

■ 23 Lakhs -2BHK East Facing Flat for sale with Car Parking, Generator & CC Cam, Nr. Last Busstop, P.M.Palem. ✆ 79938 63745 [V- 5451]

DELUXE FLATS FOR SALE

3 Bed Room Deluxe Flats with North East entrance are available at Madhurawada "Ready to Occupy"

78939 22337

■ 2B/R deluxe flats 1100 sft @26 Lakhs, 1000 sft @23 Lakhs, near Purushothapuram. Contact : 9505304444, 81426 11234 [V- 313]

■ DELUXE FLATS 3 B/R 1350 sft @ 36 Lakhs, 2 B/R 980 sft @ 23 Lakhs, Nr. DAV School, sujathanagar Cont : 9505304444, 8142611234 [V- 313]

■ 2 BED ROOM FLATS 980 SFT 6 yrs old with lift car park W/F @18L, E/F @22L Opp. Papayyarajupalem petrol bunk. ✆ 99665 37160, 8142611234 [V- 313]

■ SUPER DELUXE FLATS 2 B/R 1000 sft, 3 B/R 1300 sft U/C. 200 Mtrs from BRTS Road. sujatha nagar. ✆ 95053 04444, 81426 11234 [V- 314]

■ 1030 sft 2 B/R Deluxe Flats Ready to Occupy @26 Lakhs Nr. Mainroad Hanuman Temple, Prashantinagar, Pendurthi. Cont : 9247628518, 9394404776, 81426 11234 [V- 314]

■ కొత్త గాజువాక B.C.రోడ్ కమర్షియల్ Flat for sale. 280 చ॥గ॥ స్థలం, TNR ఫంక్షన్ హాల్ ప్రక్కన. 150 Sft మెయిన్ రోడ్, East Facing. ✆ 99488 62363 [V- 247]

■ 3 BHK, East Facing 1335 sft & West -1300 sft Flats, Ready to Occuphy @ Kommadi Road, Madhurawada. Phone : 92466 77480 / 77991 01270. [V- 69]

■ Ready to occupy 2BHK Deluxe Flats 985 Sft W/F, 1015Sft N, W/F, 1045 Sft E/f. with intercom, CC Cams, Sh uittle court, OTIS lifts for sale. Nr. : NH-5, Chandrmpalem, Madhurawada. ph : 99590 21055, 99590 21056 [V-580]

■ కొత్తవలస నుండి 1 కి॥మీ దూరంలో ఉడా అప్రూవుల్ ప్లాట్స్ అమ్మకం కలవు. Hi Tech Home & Lands. Call: 94946 39797, 94929 10012 [S- 881402]

SITE FOR SALE

■ పెందుర్తి జంక్షన్‌కు 2 కి॥మీ॥ దూరంలో ఆనందపురం రోడ్డులో 2600 చ॥గ॥లు స్థలము కలదు. గజం రూ. 5,000/-. ✆ 99122 20797, 84659 15545 [V- 611598]

■ Residential 485 sq yards duvvada corner Plot & Industrial commercials for sale. Ph : 70320 09092. [V- 305]

LAND FOR SALE

■ విశాఖ జిల్లా చోడవరం దగ్గర ఘాట్‌రోడ్ జంక్షన్‌లో $53^1/_2$ సెంట్లు (కమర్షియల్ సైట్) అమ్మకంనకు కలదు. సంప్ర: 99498 44824 [V- 599899]

TO-LET

Office Space 550 Sft with Cabins, Furniture, Mini Kitchen & Toilet in Siripuram Fort (Raymond Show Room Building) Siripuram Jn.,

98667 84991

TO-LET

■ 2 BHK Flat with all Facilities, VUDA Apartment Complex. Sitammadhara. Ready to Occupy. ✆ 98480 79193, 98486 50688 [V- 688818]

■ Office Space fully furnished with A/C 750 Sft, 4th Floor. Opp: HDFC Bank, Dwarakanagar Main Road. ✆ 79958 23013, 0891-6442444 [V- 617883]

COMMERCIAL SPACE FOR SALE

■ Commercial Property Suitable for Hotel & Service Apartment at Maddilapalem Nr CMR Central, Visakhapatnam. Ph : 93467 74849. [V- 617871]

HOUSE FOR SALE



■ ఇండిపెండెంట్ హౌస్ for sale. 60 Sq.Yds 3 Floors, Fully ఫర్నిష్‌డ్, Each Floor 1 B/R. క్లినిక్స్/ ఇనిస్టిట్యూట్స్/ Lab's/ Any Offices Prime లోకాలిటి, Nr. ఎరుకుమాంబ ఆలయం, Dondaparthi. ✆ 97033 60044, 90590 15366 [V- 617826]

■ 3 BHK 2600 Sft. Deluxe Duplex Houses for Sale with Car Parking (VUDA) at Chinamushidiwada, Cont : 98482 15235 / 0891-2558326 [V-688781]

■ 90 sq.yds Indp. Super Deluxe, Duplex Houses Ready to Occupy. @ 43 Lakhs Opp. Papayyarajupalem Petrol Bunk, Sujathanagar. Contact : 9100606554, 8142611234. [V- 314]

■ 130 sq.yds Independent Super Deluxe House Ready to Occupy @ 48 Lakhs Nr Main Road, Purushottapuram. Contact : 9100606554, 8142611234. [V- 314]



■ మా సంస్థలో Photoshop, Audio Video Editing & Spoken English నేర్పించి ఉద్యోగాలు కల్పించబడును. Accomodation కలదు. Con : Visual Arts, MM Complex, Anakapalle. Ph : 95152 10969, 84650 65405. [V- 525300]

■ ప్రముఖ MNCలో పార్ట్/ ఫుల్ టైం అవకాశాలు కలవు. రోజుకి 3 లేదా 4 గంటలు పనిచేస్తూ అధిక ఆదాయం సంపాదించే అవకాశం కలదు. ✆ 80083 85856 [V- 617884]

■ గాజువాకలో మా డైరెక్ట్ సంస్థనందు డోర్ – డోర్ సర్వే చేయుటకు అభ్యర్థులు కావలెను. Salary 8,000 – 15,000. ✆ 91825 75392 [V- 316]

■ Free Hotel Management Training & Placement. Qlf: 10th to Degree (P/F). Age: 21 to 30 Yrs. Cont: IAHMT, Maddilapalem, Vizag. ✆ 77992 34584, 99129 45144 [V- 6172]

■ Wanted Marketing Executives & Field Offices. M.J.S. College, NAD Kotha Road, Vizag. ✆ 97018 34288 [V- 688785]

■ స్టడీ సెంటర్‌లో పార్ట్/ ఫుల్ టైమ్ పనిచేయుటకు ఆయా కావలెను. @MVP Colony, విశాఖపట్నం. సంప్రదించండి: 95503 60835 [V- 5452]

■ Wanted Female Assistant to work in Zerox & Internet Centre @ Rama Talkies, Veg Market Road, Vizag. ✆ 93931 12137 [V- 5450]

■ Wanted Office Assistant (Female) with DTP Knowledge and 1 Year Experience @ Ramatalkies Veg Market Rd. ✆ 97051 58444 [V- 5449]

■ ఈ-కామర్స్ బిజినెస్ ద్వారా మీ ఇంట్లోనే ఉంటూ అతి సులభంగా ఆదాయం సంపాదించే అద్భుత అవకాశం. 2nd ఫ్లోర్, ఉడ్‌ల్యాండ్ షోరూం పైన, Opp : HDFC బ్యాంక్, ద్వారకానగర్ సంప్ర : 91821 41065. [V- 617880]

■ State Bank of India Life Wanted Financial Advisors (Rtd All Dept Pvt/Govt Emp., Housewives, Chit Agents, Working Emp) Can Earn 25-50K P/M. P/F Time. Qlf : 10th. ✆ 77939 56239 [V- 611592]

■ SBI గ్రూప్‌లో లైఫ్ మిత్రాలు SM's పార్ట్‌టైమ్ కొరకు Rtd, VRS, హౌస్‌వైఫ్స్, టీచర్స్, పోస్టల్ & చిట్ ఏజెంట్స్, ఫైనాన్షియర్స్, బిజినెస్‌మెన్స్, PAN కార్డుతో. Q : 10th & above. Age : 28 to 60 yrs. సెల్ : 80746 65355. [V- 6171]

■ Waiters Male/Female Delivery Boys to work at Madhurawada Restaurant, Vizag. Free Food, Room, Good Salary. Contact : 93461 22991. [V- 122]

■ ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్స్‌గా స్త్రీ/పు కావలెను. No టార్గెట్. No ఫీల్డ్ వర్క్, ప్రతి ఒక్కరు అర్హులే. ఫుల్/పార్ట్ టైమ్. మంచి ప్యాకేజి కలదు. ✆ 93940 38914 [V- 1525]

■ మద్దిలపాలెంలో స్వీట్స్ & బేకరీలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్ గర్ల్ కావలెను. సంప్ర : 9666 168 168, 7386 168 168 [V- 617880]

■ సీతమ్మధారలో ప్రముఖ టైలరింగ్ సంస్థలో పనిచేయుటకు కటింగ్ మాస్టర్స్ & మోడల్ బ్లౌజెస్ కుట్టగలిగిన వారు కావలెను. ✆ 99087 67681, 73865 59076. [V- 228]

■ Job Vacancies: Customer care Executives are required for a high potencial Org in Vizag. Min 3 Yrs any Job Exp. M/F retds are eligible. Income & Other benefits will be decided after selections. For Interviews call Hari Babu ✆ 97015 62489 [V- 1524]

కొడుకు మందలించాడని తండ్రి ఆత్మహత్య

పెదగంట్యాడ (గాజువాక): కొడుకు మందలించాడనే మనస్తాపంలో తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన 50వ వార్డు పరిధిలో చోటు చేసుకుంది. గాజువాక ఎస్సై భాస్కర్రావు తెలిపిన వివరాల ప్రకారం చల్లా చిన్నారావు(55) తాపీమేస్త్రిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మద్యం అలవాటు ఉండటంతో రోజూ తాగి ఇంటికొస్తున్నాడు. శనివారం ఇరువురి మధ్యా వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో మనస్తాపానికి గురైన తాతారావు సాయంత్రం గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

వ్యాన్ ఢీకొని యువకుడి మృతి

అనకాపల్లిటౌన్: జలగల మధుం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పరవాడ మండలం, గంగిరెడ్డిపాలెం(లంకెలపాలెం సమీపం)కు చెందిన తలకొండ సురేష్(20), బొడ్డు భరత్ బైక్‌పై కశింకోట నుంచి అనకాపల్లి వచ్చి, తిరుగు ప్రయాణమయ్యారు. జాతీయ రహదారిపై జలగల మధుం వద్ద యూ టర్న్ తిరుగుతుండగా విశాఖ నుంచి తుని వెళుతున్న బొలెరో వ్యాన్ ఢీ కొంది. సురేష్ అక్కడికక్కడే మృతి చెందగా, భరత్ స్వల్ప గాయలతో ఎన్టీఆర్ వైద్యాలయంలో చికిత్స పొందుతున్నాడు. సురేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు.

■ S.C, S.T, B.C, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశము కల్పించబడును. శిక్షణ + హాస్టల్ వసతి ఉచితం. సెల్ : 77028 55999, 73827 66511 [V- 6169]

■ మా సంస్థ 22 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగా ప్రారంభించే మా బ్రాంచ్ ఆఫీసులలో పర్మినెంట్‌గా జాబ్‌చేయుటకు 30 సం॥లోపు యువకులు కావలెను. అర్హత : 10th to డిగ్రీ(పాస్/ఫె). సాలరి+బస్‌పాస్+ఫ్రీరూం. 70935 59029. [V- 6163]

■ ఉద్యోగం లేదని చింతించకండి. Animation, డేటా ఎంట్రీ, హార్డ్‌వేర్ నెట్ వర్కింగ్, రిటైల్ సేల్స్‌ల్లో ఉచిత శిక్షణ, ఉచిత ఉపాధి కల్పించబడును. ✆ 90003 79933, 77028 77622. [V- 5444]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20–50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322. [B-0886507]

■ రామకృష్ణ హోం హెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20–50 సం. ✆ 95051 24000, 95051 25000 [B-0886511]

■ గాయత్రి ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20–50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 97051 51122, 9553171122, 97051 31122, 95429 61122. [B-0886508]

■ విజయవాడలో పనిచేయుటకు స్పా థెరపిస్ట్‌లు కావలెను. వసతి సౌకర్యం. మంచి జీతం + ఇన్సెంటివ్స్. ఫ్రెషర్స్‌కి ట్రైనింగ్‌తో పాటు జ్యాబ్ గ్యారెంటీ ✆ 84649 77776 [B-2575]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ వైజాగ్ సిటీలో డెలివరీ బాయ్స్ కావలెను. జీతం 7000/- పెట్రోల్/ ఫోన్. పార్ట్/ఫుల్ టైమ్. లైసెన్స్, బైక్ ఉండవలెను & 12వ తరగతి పాస్. మొబైల్: 7893539456. [WB-42890]

■ Wanted Sales Representatives for Reputed Surgical Organization in AP (Attractive Package) Mail your to skms.ag@gmail.com [L-604000]

■ విశాఖపట్నంలో అక్కయ్యపాలెం, స్టీల్‌ప్లాంట్ దగ్గర గాజువాక, గోపాలపట్నం, ద్వారకానగర్, NAD జంక్షన్ కొమ్మడి, అనకాపల్లి బ్యాంక్ ATM నందు సెక్యూరిటీ గార్డ్స్‌గా చేయుటకు కావలెను. 40 టు 60 సం॥లోపు సంప్ర : 9393711998, 9394711998 [P- 926186]


■ స్పాట్‌జాయినింగ్‌మీజిల్లాలోగల ప్రముఖ ప్రవేట్ Ltdకంపెనీలలోపనిచేయుటకుసూ॥వైజర్స్, అకౌంటెంట్స్, టీంలీడర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI అల్ ట్రేడ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. రూం + భోజనంఫ్రీ.Q:5th-డిగ్రీ.9640053166,9640211329 [G-646]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లోఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, హౌస్ కీపింగ్ (M/F) కావలెను. సంప్ర॥ 9032688849/ 040-48555762/763 [H-694544]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరి శీలించిన పిదప ప్రతిస్పందిం చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత !!





- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

అక్కయ్యపాలెం	: 99663 83113	NAD, కంచరపాలెం	: 9010810033
మురళీనగర్, మాధవధార	: 90101 33346	గాజువాక	: 90594 96122
MVP కాలనీ	: 90100 55116	సీతమ్మధార, ద్వారకానగర్	: 83415 57712
గోపాలపట్నం, పెందుర్తి	: 90101 96663	మధురవాడ, మద్దిలపాలెం	: 72077 62688

సిటీ నాలుగు లైన్లు రూ. 315/-
అదనపు లైను రూ. 85/-
గమనిక: 5% జి.ఎస్.టి అదనం

(Dwaraka) https://t.me/telugudailynews



Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు



పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన

సంకల్పానికి సలాం



ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..

(Dwaraka) https://t.me/telugudailynews



ు చూస్తూ..

• మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.





• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ



• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews

యువజనోత్సాహం

- సందడిగా విజ్ఞాన్ క్రీడా సాంస్కృతిక సంబరాలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- జాతీయ యువజనోత్సవాలు ప్రారంభం



విమ్స్ డైరెక్టర్ సత్యవర ప్రసాద్‌ను సత్కరిస్తున్న దృశ్యం

అగనంపూడి (విశాఖపట్నం):

విజ్ఞాన్ విద్యా సంస్థల క్రీడా, సాంస్కృతిక సంబరాలు (విజ్ఞాన్ ఫెస్ట్) యువతరంగ్ సంబరాలు అంబరాన్ని అంటాయి. శనివారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న యువజనోత్సవాలు దేశ వ్యాప్తంగా ఉన్న 120 ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 20వేల మంది విద్యార్థులు తమ క్రీడా, సాంస్కృతిక ప్రతిభాపాటవాలను ప్రదర్శించి అబ్బుర పర్చారు. 15 రోజుల క్రితమే క్రీడాపోటీలు నిర్వహించి, ఫైనల్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2016–17 సంవత్సరంలో బీటెక్ పూర్తి చేసిన వివిధ దేశీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉపాధి పొందిన 1150 మంది బీటెక్ గ్రాడ్యూట్లను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ గత ఎనిమిదేళ్ల నుంచి నిరాటంకంగా ఈ యువజనోత్సవాలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ప్రతి ఏటా వీటి ప్రాధాన్యత, విశిష్టత పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో క్రీడా, సాంస్కృతిక ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ఈ సంబరాలు ఉపయోగపడతాయన్నారు. విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.సత్యవర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి తరగతి గదికే పరిమిత కాకూడదన్నారు. చదువు మనిషిని విజ్ఞానవంతుడ్ని చేయడానికి ఉపయోగపడితే, వాటి ద్వారా తమకు నచ్చిన రంగంలో ప్రావీణ్యత, నైపుణ్యత సాధించేందుకు మార్గం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెద్దలు, ఉపాధ్యాయులను గౌరవించడం, క్రమశిక్షణతో మెలిగే విద్యార్థికి గౌరవం పెరగడంతోపాటు లక్ష్యాలను చేరుకోడానికి మంచి అవకాశాన్ని కల్పించుకుంటాడన్నారు.



ఆర్ఐఎన్ ఫైనాన్స్ డైరెక్టర్ వి.వి.వేణుగోపాలరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొవడం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందడంతోపాటు టీమ్ వర్క్, నైపుణ్యాభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న భారతావని యువత చేతుల్లో ఉందని, యువతే దేశ దశాదిశలను నిర్ధేశించే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల సీఈఓ పవన్‌కృష్ణ, విజ్ఞాన్ ఇంజినీరింగ్, మహిళా ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాళ్లు చల్లా నరసింహం, ఆకుల శేషారావు, వై.శ్రీనివాసరావు, యువతరంగ్ కన్వీనర్ కె.మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపాల్ హర గోవిందరావు, మేనేజర్ శేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





వేదికపై సందీప్ కిషన్, హర్షవర్ధన్ తదితరులు

యువతరంగ్‌లో సినీ సందడి

విజ్ఞాన్ యువ తరంగ్‌లో సినీ నటులు, గాయకులు సందడి చేశారు. వర్ధమాన నటులు సందీప్ కిషన్, హర్షవర్ధన్ (అమృతం ఫేమ్)లు యువతలో జోష్‌ను నింపారు. విద్యార్థులు వీరితో జతకలిపి కేక పుట్టించారు. విద్యార్థి దశలో చదవాలి, ఆడాలి. పాడాలి. నచ్చిందే చేయాలి. కాని ఇతరులను ఇబ్బంది పెట్టకూడదని సూచించారు. అమృతం ఫేమ్ హర్షవర్ధన్ కామెడీతో కడుపుబ్బా నవ్వించారు. సినీ నేపద్య గాయకుడు ధనుంజయ్ హుషారైన పాటలతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనిల్ ముళ్లపూడి, కళాశాల చైర్మన్ రత్తయ్య, సీఈఓ పవన్‌కృష్ణ పాల్గొన్నారు.

మరుపురాని రోజు



ఇదో రకమైన అనుభూతిని కల్గిస్తుంది. విజ్ఞాన్ యువతరంగ్ కార్యక్రమం జీవితంలో మరుపురాని సంఘటనగా నిలుస్తుంది. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొవడం వల్ల నూతనోత్తేజం కలుగుతుంది. ఎప్పుడూ చదువులకే కాదు ఇలాంటి కార్యక్రమాల వల్ల కూడా విద్యార్థుల్లో జోష్ నింపుతుంది.

–ఒ.కావ్య, సీఎస్ఈ, బీటెక్ విద్యార్థి

ఆనందంగా ఉంది...



విద్యార్థికి కావల్సింది విజ్ఞాన్ యాజమాన్యం అందిస్తుంది. నిత్యం ప్రాజెక్టులు, తరగతి గదులే కాదు అప్పుడప్పుడు ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలు బహిర్గతం అవ్వడానికి ఇదో చక్కటి వేదిక. అందరూ చదువుల్లోనే కాదు, తమకు ఇష్టమైన రంగంలో రాణించేలా తయారు చేసే చక్కటి వేదిక విజ్ఞాన్ ఫెస్ట్.

–అరవింద్, బీటెక్ ఫైనలియర్ విద్యార్థి, విజ్ఞాన్

మనసుకు నచ్చింది...
ఫీల్ గుడ్ మూవీ

సీఎంఆర్ సెంట్రల్‌లో సందడి చేసిన హీరో సందీప్‌కిషన్



రేడియో మిర్చిలో ఆర్జేలతో సందీప్

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): మనసుకు నచ్చింది చిత్రం ఓ మంచి ప్రేమకథా చిత్రంగా ప్రేక్షకులను అలరిస్తుంది. సూపర్ స్టార్ కృష్ణ కుమార్తె మంజుల దర్శకత్వంలో చాలా అద్భుతంగా తెరకెక్కించారని చిత్ర హీరో సందీప్‌కిషన్ అన్నారు. చిత్ర ప్రామోషన్ లోభాగంగా శనివారం సీఎంఆర్ సెంట్రల్, రేడియోమిర్చి స్టూడియోలో సందీష్‌కిషన్ సందడిచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.

- **నేను వైజాగ్‌వాడినే బాబు..**: నేను వైజాగ్ వాడినే. లాసెన్స్ బేకాలనీలో పెరిగాను. వైజాగ్ లక్కీసిటీ. ఇక్కడే సినిమాలు చూస్తూ పెరిగాను.
- మనసుకునచ్చింది ఓ డిఫరెంట్ లవ్ స్టోరీ..మంజుల ఎంతో చక్కగా తీశారని సందీప్ కిషన్‌పేర్కొన్నారు. సీఎంఆర్ సెంట్రల్‌లో సందీప్ కిషన్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు యువత ఎగబడ్డారు.

అనంతరం రేడియో మిర్చిలో సందీప్ సందడి చేశారు. ఈనెల 26వతేదీన చిత్రం విడుదల అవుతుందని పేర్కొన్నారు. ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఈ చిత్రం నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్జేలు ప్రేమ్, ఆవిలు పాల్గొన్నారు.

ఆదర్శం.. భారతీయ సంప్రదాయం

ముగ్ధులైన విదేశీ వనితలు



బాలభాను పాఠశాల సిబ్బందితో గ్రూప్ ఫొటో దిగిన విదేశీయులు (తీయని జ్ఞాపకం)

మురళీనగర్ (విశాఖ ఉత్తర):

భారతీయ సంప్రదాయ విలువలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయని విదేశీయులు అన్నారు. గురుపూజోత్సవాల్లో పాల్గొనడానికి విశాఖపట్నం వచ్చిన వీరు మురళీనగర్ బాలభాను పాఠశాలను శనివారం సందర్శించారు. ఈసందర్భంగా వీరికి పాఠశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. ముందుగా వీరు పాఠశాలలోని వివిధ తరగతులల విద్యార్థులతో ముచ్చటించారు. భారీయ ఇతిహాసాలనైన రామాయణం , మహాభారతాలపై విద్యార్థులకున్న ఆసక్తులను అడిగి తెలుసుకున్నారు. భగవద్గీతలోని ముఖ్యమైన అధ్యాయాల్లోని శ్లోకాలను స్పష్టంగా చదివి అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. ఎక్కిరాల కృష్ణమాచార్యులు వంటి గొప్పగురువులు ఇక్కడ పుట్టడం భారతీయులు అదృష్ణమని చెప్పారు. వరల్డ్ టీచర్స ట్రస్ట్ చైర్మన్ కంభంపాటి పార్వతీ కుమార్‌ను వీరు గురువుగా భావిస్తారు. ఈసందర్భంగా డాక్టర్ పార్వతీ కుమార్ మాట్లాడుతూ బాలభాను పాఠశాలలో ఆధ్యాత్మికత, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యావిధానం సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వందమంది ఐరోపా, దక్షణ అమెరికా, సెంట్రల్ అమెరికా, స్పెయిన్, జర్మనీ, ఆస్ట్రేలియా, బెల్జియం, స్విట్జర్లాండ్, అర్జెంటీనా దేశాలవారు పాల్గొన్నారు. వీరందరూ ఈనెల 11నుంచి 13వతేదీ వరకు సింహాచలంలో నిర్వహించే గురుపూజోత్సవంలో పాల్గొంటారు. కార్యక్రమంలో బాలభాను కరస్పాండెంట్ బీఆర్‌కే రాజు, డైరెక్టర్ పార్వతీ సూర్యారావు, వర్మ, ప్రిన్సిపాల్ సుభశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ మనోరమణి, పీఈటీ రమణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చీరకట్టులో ఎంతో పవిత్రత ఉంది



భారతీయ సంప్రదాయాలంటే అమితమైన ప్రేమ. ఇక్కడి మహిళల చీరకట్టు నన్ను ఆకట్టుకుంది. ఇది పవిత్రతతకు సూచికగా భావిస్తాను. మా పిల్లలందరికి మేము భారతీయ సంప్రదాయాల గురించి చెపుతాం. వారు ఎంతో ఆసక్తితో పాటిస్తారు.

–క్రిస్టినా బౌజోలెజ్, స్పెయిన్


చదువొక్కటే పరమార్థం కాదు



చదువు ఒక్కటే పరమార్థం కాదు. విద్యార్థులను చదువుపట్ల ఒత్తిడికి గురిచేయకూడదు. మాదేశంలో విద్యార్థులపై ఒత్తిడి అనేది ఉండదు. ఆ విధానాన్ని భారతీయ పాఠశాలలు అన్నింటిలోను అమలు చేస్తే బాగుంటుంది.

–మైఖేల్, బెల్జియం

మేమూ వేదాలు చదువుతాం



వేదాలు అన్ని గ్రంథాలకు మూలమని తెలుసుకున్నాం. గురువును పూజిస్తే భగవంతుడిని పూజించినంతగా భావిస్తాం. మా పిల్లలు కూడా వేదాలు నేర్చుకుంటున్నారు.

–వైప వాలైన్ లీచిల్, స్విట్జర్లాండ్

అన్ని పూజలూ చేస్తాం



మేము హోమాలు చేస్తాం. వేదాలు చదువుతాం. పురుషోత్తం, శ్రీసూక్తం, అర్నపూర్ణ అష్టకాలు నేర్చుకున్నాం. వివాహాలు కూడా భారతీయ సంప్రదాయంలోనే జరుపుతాం.

–డోరిస్ తుమిన్స్కి, ఆస్ట్రేలియా

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రమాదంతో రట్టయిన గంజాయి గుట్టు



జెర్రిపోతులపాలెం వద్ద పట్టుబడ్డ గంజాయి

- పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెం వద్ద భారీగా గంజాయి పట్టివేత
- గంజాయి వాహనంతో బీభత్సం సృష్టించిన స్మగ్లర్లు
- 270 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పెందుర్తి పోలీసులు
- సబ్బవరంలో మరో 78 కిలోలు పట్టుకున్న ఎక్సైజ్, పోలీసు అధికారులు

పెందుర్తి/సబ్బవరం: ఓ ప్రమాదం గంజాయి రవాణా గుట్టురట్టు చేసింది. పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెంలో శనివారం జరిగిన ప్రమాద స్థలంలోని ఓ వాహనంలో భారీ ఎత్తున గంజాయి పట్టుబడింది. ఏజెన్సీ నుంచి గంజాయి తరలిస్తున్న స్మగ్లర్లు తప్పించుకునే క్రమంలో రోడ్డుపై నానా బీభత్సం సృష్టించారు. ఈ క్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. మరోవైపు సబ్బవరంలో కూడా ఎక్సైజ్, పోలీసులు మరో 78 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈ ఘటనలో భార్యభర్తలు నిందితులు. అచ్చం సినీఫక్కీలో జరిగిన ఆయా ఘటనల వివరాలు ఇలా ఉన్నాయి.. పాడేరు నుంచి ఇద్దరు వ్యక్తులు టాటా సైర్రా వాహనంలో 270 కిలోల గంజాయిని విశాఖకు తరలిస్తున్నారు. సబ్బవరం–షీలానగర్‌లో రోడ్డులో వీరు వెళుతున్నారు. అదే సమయంలో గోపాలపట్నానికి చెందిన లెక్చరర్ దుర్బ ఆదిత్యశర్మ, అతని సోదరి వి.ఆర్.సి ప్రసన్నకుమారి, ఆమె కుమార్తె వి.ఆర్.సి మధుమిత స్కూటీపై సబ్బవరం వెళుతున్నారు. సరిగ్గా జెర్రిపోతుల పాలెం వద్దకు వచ్చేసరికి ఆదిత్యశర్మ స్కూటీని గంజాయి వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో ముగ్గురు కిందపడిపోయి తీవ్రగాయాలపాలయ్యారు. క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన స్థానికులు సైర్రా వాహనాన్ని వెంబడించారు. దీంతో మరింత వేగంగా దూసుకుపోయిన గంజాయి స్మగ్లర్లు గ్రామానికి సమీపంలోని బెహరా పాలిటెక్నిక్ కళాశాల వద్ద టాటా ఏస్ వాహనాన్ని ఢీకొట్టారు. దీంతో గంజాయి వాహనం మొరాయించింది. ప్రమాదంలో డోర్ తెరుచుకోవడంతో స్థానికులు అందులోని గంజాయిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పెందుర్తి సీఐ జూరెడ్డి మురళి, ఎస్ఐలు అప్పలరాజు, రామారావులు ఘటనాస్థలికి చేరుకుని గంజాయితో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అవినాస్ అనే తమిళనాడుకు చెందిన స్మగ్గర్ను పట్టుకోగా మరో నిందితుడు పరారీ అయినట్లు సీఐ తెలిపారు.



అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్న గంజాయి

సబ్బవరంలో..

డుంబ్రిగుడకు చెందిన భార్యాభర్తలు కిమిడి గోవింద్, నిర్మల స్కార్పియో వాహనంపై పర్యాటక శాఖకు చెందిన స్టిక్కర్ అంటించుకుని దాదాపు 78 కిలోల గంజాయితో నగరానికి బయలు దేరారు. దీనిపై సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డీఎస్పీ దేవ ప్రసాద్, ఎస్ఐ సి.హెచ్.వి.ఐ ప్రసాద్ తమ బృందంతో వడ్డాది–చోడవరం రోడ్డులో మాటు వేశారు. చోడవరం సమీపంలో వాహనాన్ని ఆపే ప్రయత్నం చేయగా చాకచక్యంగా తప్పించుని సబ్బవరం వైపు దూసుకొచ్చారు. దీనిపై ఎక్సైజ్ అధికారుల నుంచి సమాచారం అందుకున్న సబ్బవరం పోలీసులు స్కార్పియోను అడ్డుకుని తనిఖీ చేశారు. వాహనం అడుగ భాగంలో దాదాపు 78 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గోవింద్, నిర్మలను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.21,400, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల ఆరేళ్ల కుమారుడిపై కేసు పెట్టకుండా విడిచిపెట్టారు.

వైఎస్సార్ సీపీలో భారీ చేరికలు



కుమార్‌తో పాటు వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులకు కండువాలు వేసి స్వాగతిస్తున్న వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్

గోపాలపట్నం(విశాఖ పశ్చిమ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో 67,68 వార్డులనుంచి భారీగా యువకులు, మహిళలు చేరారు. రామకృష్ణానగర్‌లో శనివారం కుమార్‌స్కూల్ అధినేత బత్తుల ఆగ్నేల్‌కుమార్ నేతృత్వంలో అనేకమంది అభిమానులు, నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. 68,67వార్డుల నుంచి ఎన్.కిరణ్‌రెడ్డితో పాటు విశాఖ యువసేన సభ్యులు, నైదాన రామకృష్ణయాదవ్, గొలగాని శ్రీను తదితరులు, మరో మహిళా నాయకురాలు మీసాలరత్నం తదితరులు పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

వీరందరికీ వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మళ్ల విజయప్రసాద్ ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ధ్వజమెత్తారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వనందుకు ఓటేయాలా...రుణమాఫీ, విశాఖ రైల్వేజోన్ అమలు చేయనందుకు ఓటేయాలా...వీధికి పది బెల్టుషాపులు ఇచ్చారని ఓటేయాలా...అంటూ మండిపడ్డారు. మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ ప్రసంగిస్తూ పశ్చిమ నియోజకవర్గంలో భూకబ్జాలు పెచ్చుమీరుతున్నాయని, ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలకు నాయకుల కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడమేంటని ప్రశ్నించారు. కుమార్ స్కూల్ అధినేత బత్తుల ఆగ్నేల్‌కుమార్ ప్రసంగిస్తూ తాను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానని , ఇక నుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొని బలోపేతానికి శ్రమిస్తానని చెప్పారు. పార్టీ 68వవార్డు అధ్యక్షుడు గొర్లె అప్పలస్వామినాయుడు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి ఆళ్ల పైడిరాజు, 67వవార్డు అధ్యక్షుడు చుక్కాప్రసాదరెడ్డి, కార్యదర్శి దొడ్డి సతీష్, నగర అధికార ప్రతినిధి బాకిశ్యాంకుమార్‌రెడ్డి, వార్డు అధ్యక్షులు ముర్రువాణీ నానాజీ, రత్నాకర్, యువజన విభాగం అధ్యక్షుడు కార్తీక్, కోనపల్లి సతీష్, గోవిందు, సంపంగి కామేష్, నాగభూషణం, కొఠాన ఈశ్వర్రావు, సాగర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

2019 నాటికి 15 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ ఉత్పత్తి



వినియోగదారులతో సమావేశమైన ఆలోక్‌నంద్

మద్దిలపాలెం(వశాఖ తూర్పు): ఆయిల్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (వోఎన్‌జీసీ) భారతదేశ తూర్పుతీరంలో చమురు, సహజవాయువులను నూతన సాంకేతిక ఆవిష్కరణల ద్వారా లోతైన జలాల నుంచి రోజు 15 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను 2019 మధ్యకాలంలో ఉత్పతి చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని ఈస్ట్రన్ ఆఫ్‌సోర్స్ ఆసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆలోక్‌నందన్ చెప్పారు. తూర్పు తీరంలో త్వరలో లభ్యమయ్యే నీటి నుంచి ఉత్పత్తి అయ్యే గ్యాస్ కోసం డిమాండ్ ,మార్కెట్ పరిస్థితులను అంచనా వేసేందుకు శనివారం హోటల్ గ్రాండ్‌బేలో వినియోగదారులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా ఆలోక్‌నంద్ మాట్లాడుతూ 2018 ఫిబ్రవరి నాటికి రోజుకు గరిష్టంగా 5 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ అదనంగా ఉత్పత్తి కానుందని తెలిపారు. ఇది 2019 మధ్యకాలానికి 15 మిలియన్ క్యూబిక్ మీటర్లకు చేరుతుందన్నారు. పారిశ్రామిక వాడకానికి ప్రోత్సహించడంతో ఉత్పత్తి అయిన గ్యాస్‌ను అమ్మడానికి ఓఎన్ జీసీ లాంటి ఎక్స్‌ప్లోరేషన్, ఉత్పత్తి సంస్థలకు ప్రోత్సాహంగా ఉంటుందని వోఎన్‌జీసీ మార్కెటింగ్ ప్రధానాధికారి గుహేన్వర్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎల్‌పీజీఐసీ కె.ప్రవీణ్, ఏపీ ప్రభుత్వ ముఖ్యఅధికారులు, ఛాంబర్స్ కామర్స్ అండ్ గెయిల్ ఏపీజీఐసీ , ఏపీజీపీసీఎల్, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్పిక్, దీపక్ ఫెర్టిలైజర్స్ సంస్థలు ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రజా తీర్పును గౌరవించాలి

సిటు అఖిల భారత అధ్యక్షురాలు హేమలత



సీహార్స్ కూడలిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడుతున్న సిటు అఖిల భారత అధ్యక్షురాలు హేమలత

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ): డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం ప్రజల తీర్పును గౌరవిస్తూ కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు హేమలత డిమాండ్ చేశారు. సీహార్స్ కూడలిలో డీసీఐ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గత 40 రోజులుగా సంస్థ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద శనివారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అఖిలపక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బ్యాలెట్‌ను లెక్కించారు. లాభాల్లో ఉన్న సంస్థను ప్రైవేటీకరించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిటు రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నరసింగరావు, నగర అధ్యక్షుడు ఆర్. కె.ఎస్.వి.కుమార్, కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, డీసీఐ నాన్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వి.ఎస్.పద్మనాభరాజు, పబ్లిక్ సెక్టార్ కో ఆర్డినేషన్ కమిటీ సమన్వయకర్త ఎస్.జ్యోతీశ్వరరావు, ఏఐటీయూసీ ప్రతి నిధి మార్కండేయులు, ఇంటక్ జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి మల్లయ్య, డీసీఐ ఉద్యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి ఎన్.నరసింగరావు, అధిక సంఖ్యలో ట్రేడ్ యూనియన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘సేవ్ పబ్లిక్ సెక్టార్-డెవలప్ విశాఖ’ పుస్తకావిష్కరణ

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): ‘సేవ్ పబ్లిక్ సెక్టార్–డెవలప్ విశాఖ’ పేరిట పబ్లిక్ సెక్టార్ కో–ఆర్డినేషన్ కమిటీ రూపొందించిన పుస్తకాన్ని సిటు ఆలిండియా అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత, సిటు రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నరసింగరావు శనివారం ఎల్లమ్మతోటలో గల సిటు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖలో ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు దేశానికి, విశాఖ అభివృద్ధికి సంస్థలు అందించిన విశేష సేవలు, వీటిపై ప్రభుత్వాల విధానాల ప్రభావం జరుగుతున్న నష్టం, నేటి స్థితిగతులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిటు భావించిందన్నారు. అందుకు ‘ప్రభుత్వరంగ పరిశ్రమలను కాపాడుకుందాం. విశాఖ నగరాన్ని అభివృద్ధి చేద్దాం’ అనే తెలుగు పుస్తకాన్ని ముద్రించినట్టు చెప్పారు. సిటు గ్రేటర్ విశాఖ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, పబ్లిక్ సెక్టార్ కో–ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిటు ఆలిండియా అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత, రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నరసింగరావు తదితరులు

‘సాక్షి’ ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI



విజ్ఞానం మేళవింపు

- విలువలతో కూడిన బోధన అవసరం
- అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ రామ్‌జీ
- గుడిలోవలో ఉన్న విజ్ఞాన విహార్‌లో ఎగ్జిబిషన్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ రామ్‌జీ

ఆనందపురం :

విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించిన నాడే సమాజానికి మంచి పౌరులను అందించగలమని అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కె.రాంజీ చెప్పారు. గుడిలోవ విజ్ఞాన విహార్ ఆవాస విద్యాలయం వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కళా వైజ్ఞానిక ప్రదర్శనలను ఆయన శనివారం ప్రారంభించారు. సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజాభివృద్ధికి పాటు పడాలని సూచించారు. భాషా ప్రాంత బేధాలున్నా మన సంస్కృతిని, జాతీయతను కాపాడుకోవాలన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సీపీవో తీగెల భాస్కర్ మాట్లాడుతూ పాఠశాల జీవితాలను తీర్చిదిద్దే దేవాలయాలని, అక్కడ నుంచి ప్రేరణ పొందాలని చెప్పారు. ప్రముఖ రచయిత్రి పూసర్ల రామహరిత మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి ప్రపంచంలో ఎంతో ఉన్నత స్థానం ఉందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన విహార్ కమిటీ చైర్మెన్ ఎన్.సుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలు



వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కళా వైజ్ఞానిక ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది. 428 మంది విద్యార్థులు సుమారు 120 ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. పెట్రోలియం శుద్ధీకరణ, సహజ సిద్ధమైన సబ్బులు, సెంట్ల తయారీ, పరమాణు నిర్మాణం, జియో థర్మల్ పవర్ ప్లాంట్ ఉపయోగం, హైపర్ సోనిక్ బ్రహ్మోస్ క్షిపణి వల్ల ప్రయోజనాలు న్యూక్లియర్ సబ్ మెరైన్ నమూనా వంటి అంశాలు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి.

ఐక్యతతోనే హక్కులు సిద్ధి

మధురవాడ: కార్మికులు ఐకమత్యంగా ఉంటేనే హక్కులు సిద్ధిస్తాయని ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు వామనమూర్తి అన్నారు. జీవీఎంసీ 5వ వార్డు మానం ఆంజనేయులు కాలనీలో శ్రీ దుర్గాగణపతి ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి. వేలంగిణిరావు పాల్గొన్నారు. **నూతన కార్యవర్గం ఇదే**

సంఘం అధ్యక్షుడిగా జి. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కులపర్తి నాగేశ్వరరావు, కార్యదర్శిగా జి. శ్రీను, సహాయ కార్యదర్శిగా చినబాబు, కోశాధికారిగా ఎంవీ కృష్ణ కార్యవర్గ సభ్యులుగా జె. బ్రహ్మం, రాజు, ఎస్. చిన్నబాబు, కాశీ, పి, రాజు, రమేష్‌లు ఎన్నికయ్యారు.

ఓక్రిడ్జ్‌లో వింటర్ క్యాంప్



తగరపువలస: భీమిలి మండలం శింగనబంద ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో మూడు రోజుల పాటు నిర్వహించున్న వింటర్ క్యాంప్ శనివారం ప్రారంభం అయింది. 8 నుంచి 14 ఏళ్ల వయసు గల 220 మంది విద్యార్థులు నగరంలోని 15 పాఠశాలల నుంచి పాల్గొన్నారు. టార్జాన్ స్వింగ్, ట్రస్ట్ పాల్, హాట్ ఎయిర్ బెలూన్‌వంటి సాహస కార్యక్రమాలు చేయించారు. స్కూల్ డైరెక్టర్ అమిత్‌జైన్ మాట్లాడుతూ టెంట్‌లో రాత్రివేళ ఒంటరిగా గడపడం అనే సాహసోపేతమైన కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తుందన్నారు.

హౌసింగ్ పథకంలో అక్రమాలపై నిరసనలు

తగరపువలస: ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో టీడీపీ కార్యకర్తలకే తప్ప విపక్షాలకు చెందిన వారికి ఇళ్లు మంజూరు కావడం లేదని భీమిలి మండలం తాటితూరు, మజ్జివలస పంచాయతీలకు చెందిన వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్ నాయకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై అధికారుల నుంచి సరైన స్పందన రాకపోవడంతో తాటితూరులో సభ నుంచి ఎంపీటీసీ దుంపల నాగమణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పతివాడ రాంబాబు వాకౌట్ చేశారు. మూడేళ్ల కిందట పంచాయతీలోని యాతపేటలో 15 మంది ఇళ్లు కాలిపోతే వారికి కాకుండా మేడలు ఉన్న వారికే మళ్లీ ఇళ్లు మంజూరు చేశారని నాగమణి తాటితూరు సభలో ఆరోపించారు. మజ్జివలసలో కూడా హౌసింగ్, పింఛన్లు జన్మభూమి కమిటీల చేతుల్లో బందీ అయిపోతున్నాయని సర్పంచ్ తుపాకుల ఆదిలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ యరబాల కృష్ణవేణి, ఎంపీడీఓ కె.హరిప్రసాదరావు, తహసీల్దార్ గంగాధరరావుపాల్గొన్నారు.

గంభీరం సభలో నిలదీత

ఆనందపురం : ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు పరిష్కరించకుండా గ్రామ సభలు ఎందుకు నిర్వహించడమని గంభీరంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు అధికారులను నిలదీశారు. వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి బొట్టా రామకృష్ణ, సీనియర్ నాయకుడు ఉప్పాడ రామిరెడ్డి మాట్లాడుతూ శ్మశానానికి రోడ్డు లేక పోవడం వల్ల గెడ్డలు దాటుకొని వెళ్లాల్సి వస్తోందని ధ్వజమెత్తారు. దుక్కవానిపాలేనికి చెందిన ఇలిపిల్లి సన్యాసిరావు, ముసలయ్య మాట్లాడుతూ ఐఐఎం కోసం భూ సేకరణ జరిపి, ఆపరిధిలో ఉన్న క్వారీ కార్మికులకు పరిహారం కింద రూ.50 వేలు చొప్పున అందజేస్తామని ప్రకటించిన అధికారులు పత్తాలేకుండా పోయిందన్నారు. ప్రత్యేకాధికారి రామరాజు, ఎంపీడీవో బి.అరుణశ్రీ, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మెన్ కోరాడ నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే రచ్చబండ

- వైఎస్సార్‌సీపీ భీమిలి సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల

సాగర్‌నగర్: ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమాలు శనివారం రాత్రి ఆరోవార్డులోని శాంతినగర్‌లో నిర్వహించారు. భీమిలి సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొండవాలు ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, పక్క గృహాలు తమకు మంజూరు చేయడం లేదని పలువురు మహిళలు విజయనిర్మలకు చెప్పుకున్నారు. 20 ఏళ్ల నుంచి కాలనీలో నివాసముంటున్నా తమకు పక్కా ఇళ్లు మంజూరు చేయలేదని కసిరెడ్డి అరుణ వాపోయారు. ఇదే కాలనీకి చెందిన 69 ఏళ్ల వృద్ధురాలు కొయ్య ఎల్లయ్యమ్మ, బోరపాపయ్యలు పింఛన్లు రాలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై విజయనిర్మల స్పందిస్తూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే పేదల కష్టాలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు లొడగల రామ్మోహన్, పార్టీ శ్రేణులు మౌళి, జయబాబు, సుంకరి హరిబాబు పాల్గొన్నారు.



రచ్చబండలో మాట్లాడుతున్న అక్కరమాని విజయనిర్మల

ఏడుగురు మందు బాబులకు జైలు, జరిమానా

ఆనందపురం : మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడ్డ ఏడుగురికి భీమిలి నాలుగో ఏఎంఎం కోర్టు జడ్జి ఎం.సుధారాణి శనివారం జైలు శిక్ష, జరిమానా విధించారు. ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.సోమరాజు తెలిపిన వివరాలు .. ఇటీవల మండలంలోని వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మారుతి ప్రగడ కిశోర్‌బాబు, జక్కన్న భాస్కరరావు, పిల్ల తమ్మునాయుడు, డెక్కల మరడయ్య, పాలవలస శ్రీను, చల్లా నూకరాజు, దుక్క రమణ అనే వ్యక్తులకు ఒక్కొక్కరికి రెండు రోజులు జైలు శిక్ష, రూ.2 వేలు చొప్పున జరిమానా విధించారు.

పర్యాటక ప్రాంతంగా పొట్నూరు విజయ స్థూపం



స్టడీమెటీరియల్ అందజేస్తున్న గంటా

పద్మనాభం: పొట్నూరులోని శ్రీకృష్ణదేవయ రాయుల విజయ స్థూపాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పొట్నూరు, పెంట, కృష్ణాపురం గ్రామాల్లో శనివారం జన్మభూమి సభలు జరిగాయి. పొట్నూరు సభలో ఆయన మాట్లాడారు. గోస్తనీనదికి అనుసంధానంగా ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు, రెడ్డిపల్లి–పొట్నూరు రోడ్డు మరమ్మతులకు చర్యలు చేపట్టాలని స్థానిక నాయకుడు ఎం.నందీశ్వరరావు కోరారు. మంత్రి పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌పంపిణీ చేశారు.

విభిన్న రంగాల్లో మహిళలు రాణించాలి

తగరపువలస: మహిళలు విభిన్నరంగాల్లో రాణించాలని జీవీఎంసీ భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు అన్నారు. శనివారం భీమిలి జోన్ 7,8 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడుతూ పరిసరాలు స్వచ్ఛంగా ఉంటే ఆరోగ్యం కూడా అంతే స్వచ్ఛంగా ఉంటుందన్నారు. అంబేడ్కరు హైస్కూల్ చిన్నారులు, ఉపాధ్యాయినులు వేసిన రంగవల్లులను తిలకించారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొప్పల రమేష్,బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మెహబూబ్ జాన్, శానిటరీ ఇనస్పెక్టర్ ఆర్.రవి, ప్రధానోపాధ్యాయుడు వై.స్వామి పాల్గొన్నారు.

రేషన్ సరకులు సక్రమంగా అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మధురవాడ: జీవీఎంసీ 4,5 వార్డుల్లో రద్దు చేసిన రేషన్ డిపోలును పునరుద్ధరించి ప్రజలకు సక్రమంగా సరుకులు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో మల్లువలస జగదీశ్వరరావు మాట్లాడుతూ స్వామీ వివేకానంద జయంతిని చంద్రంపాలెం హైస్కూల్లో ఘనంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. శివశక్తినగర్ రోడ్డులో పలు కాలనీలకు తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు తక్షణమే వారికి తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సంఘ కార్యవర్గ సభ్యులు నాగోతి సూర్యప్రకాశరావు, బ్రహ్మాజీరావు, నమ్మి శంకరరావు, తాతపూడి ప్రదీప్‌కుమార్, బి. పాపారావు, జగన్మోహనరావు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన వైజ్ఞానిక ప్రదర్శన



వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తున్న ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

పీఎంపాలెం: సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్నో ఎక్స్‌పో–2కె 18 లో భాగంగా నిర్వహించిన సాంకేతిక వైజ్ఞానిక ప్రదర్శన సందర్శకులను అబ్బురపరచింది. పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు కాలుష్య రహిత విద్యుత్ ఉత్పాదనకు సంబంధించి పలు నమూనాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కాలుష్యరహిత విద్యుత్ ఉత్పత్తిని ప్రధాన అంశంగా ఈ వైజ్ఞానిక ప్రదర్శ నిర్వహించారు. సోలార్ విద్యుత్ , విండ్ విద్యుత్ మొదలైన 85 సమూనాలు విజయవంతగా ప్రదర్శించి సందర్శకుల మన్ననలు అందుకున్నారు.ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు సదంర్శించారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో
ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సాక్షి సంప్రదించవలసిన నెంబర్లు
90108 29922
టోల్ ఫ్రీ నెం. 1800 270 1083 (7AM to 8 PM)

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

రగిలిన గంగపుత్రులు



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, మత్స్యకారులు

- సీఎం అనుచిత వ్యాఖ్యలతో మనస్తాపం
- దీక్ష శిబిరానికి పోటెత్తిన మత్స్యకారులు
- సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే అవమానిస్తారా?
- మత్స్యజాతిని హీనంగా చూస్తారా?
- మండిపడిన ఎస్టీ సాధన సంఘ నాయకులు
- చేతకాని సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- దీక్షా శిబిరాన్ని సందర్శించిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోపిదేవి

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ):

'మేమంటే అంత అలుసా.. హుందాగా వ్యవహరించాల్సిన ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడతారా? సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే అవమానిస్తారా? మా జాతిని హీనంగా చూస్తారా? హక్కుల కోసం పోరాడే హక్కు మాకు లేదా? పరుష పదజాలంతో మాట్లాడిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీనే మేము అడుగుతున్నామే తప్పా.. గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. చంద్రబాబు తోలుతీస్తే.. ఆయనకు పోలుసు మేం తీస్తాం' అంటూ మత్స్యకారులు మండిపడ్డారు. ఎస్టీ జాబితాలో చేరుస్తామన్న హామీని అమలు చేయాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వేదికగా మత్స్యకారులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 11వ రోజుకు చేరాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు మండిపడుతూ రిలే నిరాహార దీక్షా శిబిరానికి నగరంతో పాటు జిల్లాకు చెందిన మత్స్యకారులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని చేతగాని సీఎం చంద్రబాబు డౌన్‌డౌన్ అంటూ నినదించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ దీక్షా శిబిరాన్ని సందర్శించి మత్స్యకారులకు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ శిబిరంలో పాల్గొని మత్స్యకారులతో మాట్లాడారు. శనివారం నాటి దీక్షలో మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు, మాజీ కార్పొరేటర్లు చింతపల్లి పోతురాజు, కదిరి అప్పారావు, ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీసీ అప్పారావు, వైఎస్సార్ సీపీ మహిళ విభాగం నగర అధ్యక్షురాలు గరికిన గౌరీ, కోదండరామయ్య, పీరుపల్లి రాజీ, గంగాధర్, తెడ్డు శంకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కోస్తాంధ్ర మత్స్యకార సంఘం అధ్యక్షుడు తెప్పల శాంతారామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఓట్ల కోసం మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్పిస్తానని చెప్పి.. ఇప్పుడు ఆ మాటను చంద్రబాబు దాటవేస్తున్నారని ఆరోపించారు. ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై విశాఖ వచ్చిన చంద్రబాబును కలవడానికి వెళ్తే తమాషాలు చేస్తున్నారా? తోలు తీస్తా.. తాట తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలు మత్స్యకారులను ఆవేదనకు గురిచేశాయన్నారు. 40 లక్షలున్న మత్స్యకారులను చంద్రబాబు అవమానపరిచారన్నారు. తీరంలో ఉన్న అన్ని జిల్లాల మత్స్యకారుల ఓట్లతోనే చంద్రబాబు గద్దెనెక్కిన సంగతి మరచినట్టుందని విమర్శించారు. ప్రదేశ కాంగ్రెస్ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంటుముచ్చు తాతారావు మాట్లాడుతూ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన మత్స్యకారులను చంద్రబాబు అవమానించడం తగదన్నారు. ఇది చంద్రబాబు ప్రభుత్వ పతనానికి నాంది అని అన్నారు.

మనోభావాలు దెబ్బతీశారు



చంద్రబాబు మత్స్యకారుల మనో భావాలు దెబ్బతీశారు. మేమేమి గొంతెమ్మ కోర్కెలు కోరలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాన్నే అడుగుతున్నాం. కాపులను బీసీ జాబితాలోనూ.. బోయ వాల్మీకిని ఎస్టీ జాబితాలో చేరుస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుని కేంద్రానికి పంపారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని హామీనిచ్చింది కూడా మీరే. కేబినేట్‌లో నిర్ణయం తీసుకుని కేంద్రానికి పంపాల్సిన బాధ్యత మీపై ఉంది. ఇప్పటికే మత్స్యకారులు ఆగ్రహజ్వాలతో మండిపోతున్నారు. ఎస్టీ జాబితాలో చేర్చి శాంతింపజేయండి.

– బుద్ధా నీలకంఠం, మాజీ కార్పొరేటర్

ఎమ్మెల్యే వాసుపల్లి రాజీనామా చేయాలి



మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకార జాతిని అవమానపరచినా.. ఎమ్మెల్యేగా కొనసాగడం సిగ్గుచేటు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకూ పోరాడుతాం. హక్కుల సాధనకై ఉద్యమిస్తాం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఒక సామాజిక వర్గాన్ని.. ఆ వర్గానికి చెందిన నాయకులను పరుష పదజాలంతో తిట్టడం తగదు. మత్స్యకారులకు ఇంత అవమానం జరిగినందుకు ఎమ్మెల్యే నైతికంగా రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొనాలి.

– కోలా గురువులు, వైఎస్సార్ కాంగ్రెస్ దక్షిణ సమన్వయకర్త

చంద్రబాబు దిగజారుడు మాటలు సిగ్గుచేటు



చంద్రబాబు దిగజారుడు మాటలు మాట్లాడడం సిగ్గుచేటు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం రోజున మీరు చేసిన ప్రకటన గుర్తుకు రాలేదా? హామీ అమలు చేయమంటే రుసురుసలాడుతారా.? సీఎం స్థాయి వ్యక్తి ఇలా మాట్లాడొచ్చా?

– పేర్ల విజయ్‌చందర్, మాజీ కార్పొరేటర్, వైఎస్సార్ సీపీ నాయకుడు

ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ఉద్యమం



చంద్రబాబు రెచ్చిపోయి మాట్లాడినా.. మా ఉద్యమం శాంతియుతంగానే సాగుతుంది మత్స్యకారులను కించపరిచి మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేశాం. అలా అని.. ఉద్యమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపం. ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ఉద్యమం కొనసాగుతుంది.

– మూగి శ్రీరామమూర్తి, మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి కన్వీనర్



దీక్షా శిబిరానికి ర్యాలీగా తరలివచ్చిన మత్స్యకారులు

బాబూ..పద్ధతి మార్చుకో...

- బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయ్
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోపిదేవి



సాక్షి, విశాఖపట్నం: మత్స్యకార సామాజికవర్గాల ప్రతినిధులపై స్థాయిని మరిచి 'తాట తీస్తా.. తోలు తీస్తా' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాబు అన్న మాటలకు మత్స్యకార నేతలు కన్నీటి పర్యంతమయ్యారని, అంతలా మత్స్యకారులను అవమానపర్చారన్నారు. 'నువ్వు తాట తీయడం కాదు..నిన్ను ఆ గద్దెపై కూర్చోపెట్టిన మత్స్యకారులే నీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ' చంద్రబాబును ఆయన హెచ్చరించారు. కులాల కుంపట్లు పెట్టి చంద్రబాబు తన రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని మండి పడ్డారు. ఎన్నికల ముందు తమ సామాజిక వర్గీయులపై వల్లమాలిన ప్రేమ ఒలక బోసి.. ఎవరూ అడగకపోయినా ఎస్టీల్లో చేర్చుతామని హామీ ఇచ్చింది నువ్వు కాదా అని సీఎంను ప్రశ్నించారు. ఇటీవలే విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రం వేదికగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి హోదాలో తానిచ్చిన హామీని మత్స్యకారులకు గుర్తు చేశాడన్నారు. మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చే విషయాన్ని చంద్రబాబు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. టీడీపీ హయాంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసిన కార్యక్రమాలకు నక్కకు.. నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉందన్నారు. వెంటనే సీఎం క్షమాపణ చేపట్టాలని, మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని మోపిదేవి డిమాండ్ చేశారు.

చంద్రబాబూ.. మతిభ్రమించిందా?

మత్స్యకార సంఘ నాయకులు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ):

'ముఖ్యమంత్రి చంద్రబాబుకు మతిభ్రమించింది. వయసు మీరుతున్న కొద్దీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదు. కుల రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు' అని మత్స్యకార నాయకులు తెప్పల శాంతారామ్, గంటా పాపారావు ఆరోపించారు. మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి శనివారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మత్స్యకారులపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సీఎం తమను ఎస్టీల్లో చేర్చుతామన్న హామీని నెరవేర్చకపోవడంతో మత్స్యకార సంఘాలు నిరసన, రిలే నిరాహారదీక్షలు చేస్తున్నాయని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 27 రోజులుగా.. విశాఖ జిల్లాలో 11 రోజులుగా దీక్షలు చేస్తుండడంతో అన్ని రాజకీయ పార్టీల నాయకులు వచ్చి సంఘీభావం తెలుపుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి మత్స్యకార జాతిని అవమానపరిచే విధంగా మాట్లాడడం పద్ధతి కాదన్నారు. కుల రాజకీయాలు చేసి పబ్బం గడుపుతున్న చంద్రబాబుకు మత్స్యకారులంటే అలుసా..అంటూ ధ్వజమెత్తారు. ' 70 ఏళ్ల వయసున్న సీఎం మాట్లాడిన తీరు బాగాలేదు. సీఎం దగ్గరకు వెళ్లి వారు ఆయనకన్నా పెద్ద వయస్కులు. వారిని కూడా గౌరవించకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. చంద్రబాబులాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు. గ్రామగ్రామాన ఉద్యమాన్ని తీవ్రతరం చేయించి రానున్న ఎన్నికల్లో టీడీపీని ఓడిస్తాం.' అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశంలో ఉన్న మత్స్యకార నాయకులు సీఎం వ్యాఖ్యలపై గళం విప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మత్స్యకార ఎస్టీ సాధన సమితి కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి, నాగభూషణం, రామ్‌దాస్, నాగరాజు పాల్గొన్నారు.



మీ కోసం యాత్రలో చంద్రబాబు ఇచ్చిన హామీకి సంబంధించి పేపర్ క్లిప్పింగ్‌ను చూపిస్తున్న మత్స్యకార సంఘ ప్రతినిధులు

బీసీలతో పెట్టుకుంటే తాటతీస్తాం



వైఎస్సార్ కాంగ్రెస్ తూర్పు సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బీసీలే తాటతీస్తారని హెచ్చరించారు. అత్యధిక శాతం ఉన్న బీసీల ఓట్లతో గెలిచి వారినే అవమానిస్తే సహించబోమన్నారు. 2019 ఎన్నికల్లో బీసీలే చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మత్స్యకారులకు సంఘీభావం తెలిపిన వారిలో పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఫక్కి దివాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి తదితరులు ఉన్నారు.

ముందంజలో తెలుగు రాష్ట్రాల వర్సిటీలు



విజయం సాధించిన విజ్ఞాన వర్సిటీ జట్టు

- సౌత్‌జోన్ అంతర వర్సిటీ మెన్ క్రికెట్ టోర్నీ

విశాఖ స్పోర్ట్స్: సౌత్‌జోన్ అంతర వర్సిటీ మెన్ క్రికెట్ టోర్నీలో రెండు తెలుగు రాష్ట్రాల యూనివర్సిటీల జట్లు ముందంజలో ఉన్నాయి. ఏపీకి చెందిన కృష్ణా, నాగార్జున, విజ్ఞాన్, శ్రీవేంకటేశ్వర, విక్రమ సింహపురి వర్సిటీల జట్లు, తెలంగాణాకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ జట్టు విజయం సాధించి తదుపరి రౌండ్‌కు చేరుకున్నాయి. జేఎన్‌టీయూకే వాకోవర్ విజయాన్నందుకుంది. ఆదికవి నన్నయ్య, శాతవాహన, రాయలసీమ, యోగివేమన, దామోదరం సంజీవయ్య, కాకతీయ, గీతం వర్సిటీల జట్లు పరాజయం పాలై టోర్నీ నుంచి నిష్క్రమించాయి. ఏయూ ఆధ్వర్యంలో రఘు విద్యా సంస్థల సహకారంతో ఈ పోటీలు జింక్, స్టీల్ ప్లాంట్, రైల్వే, గీతం, ఎంవీజీఆర్, జేఎన్‌టీయూ, వీజ్జీ, ఎంఆర్ కళాశాలలతో పాటు ఆర్‌ఈసీ మైదానంలో జరుగుతున్నాయి. అన్నా యూనివర్సిటీపై మంగళూర్ వర్సిటీ, అలగప్పపై కువెంపు వర్సిటీ, బెంగళూర్‌పై మైసూర్ వర్సిటీ, కర్ణాటకపై కాలికట్ యూనివర్సిటీ, యూఏహెచ్‌ఎస్‌పై భరత్ ఇన్‌స్టిట్యూట్ వర్సిటీ, రాణి చెన్నమ్మ వర్సిటీపై అన్నామలై, ఎస్‌సీహెచ్‌ఎస్వీఎంపై పీఈఎస్ విజయం సాధించాయి.

- నిఖిల్ 70, కౌశిక్ 65 పరుగులతో కృష్ణా వర్సిటీ ఏడు వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. ప్రతిగా బ్యాటింగ్‌కు దిగిన ఆదికవి నన్నయ్య వర్సిటీ 84 పరుగులకే కుప్పకూలింది.
- గుల్బర్గ వర్సిటీ తొమ్మిది వికెట్లకు 142 పరుగులు చేయగా.. శాతవాహన వర్సిటీ 58 పరుగులకే ఆలౌటై 84 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.
- నినిత్‌రెడ్డి 68, నితీష్ 49 పరుగులతో ఉస్మానియా వర్సిటీ ఎనిమిది వికెట్లకు 184 పరుగులు చేసింది. ఆదినారాయణ నాలుగు వికెట్లు తీశాడు. ప్రతిగా యోగివేమన వర్సిటీ 105 పరుగులే చేయగలిగింది.
- ఏడు వికెట్ల తేడాతో బీఎస్‌ఎఆర్ క్రిసెంట్ వర్సిటీపై నాగార్జున వర్సిటీ జట్టు విజయం సాధించింది. బీఎస్‌ఎఆర్ 108 పరుగులు చేయగా.. ఏఎన్‌యూ మూడు వికెట్లు కోల్పోయి విజయాన్ని సొంతం చేసుకుంది.
- బళ్లారి వీఎస్‌కే వర్సిటీపై 78 పరుగుల తేడాతో విజ్ఞాన్ విజయం సాధించింది. నాలుగు వికెట్లకు 159 పరుగులు చేయగా.. విజ్ఞాన్ తరపున అఖిల్ 53, ఈశ్వర్ 29 పరుగులు చేశారు. ప్రతిగా వీఎస్‌కే 81 పరుగులకే కుప్పకూలింది. రఘురామ్, రవితేజ రెండేసి వికెట్లు తీసి విజ్ఞాన్‌కు విజయాన్నందించారు.
- రెండు వికెట్ల తేడాతో భారతీయార్ వర్సిటీపై శ్రీవేంకటేశ్వర వర్సిటీ జట్టు విజయం సాధించింది. భారతీయర్ 109 పరుగులు చేయగా.. ఎస్వీయూ ఎనిమిది వికెట్లు కోల్పోయి విజయ లక్ష్యాన్నందుకుంది.
- ఏడు వికెట్ల తేడాతో గీతం వర్సిటీపై విక్రమ సింహపురి వర్సిటీ జట్లు విజయం సాధించింది. విక్రమ సింహపురి ఏడు వికెట్లకు 143 పరుగులు చేసింది. ప్రతిగా గీతం వర్సిటీ 136 పరుగులే చేయగలిగింది.
- రాయలసీమ వర్సిటీ ఎనిమిది వికెట్లకు 131 పరుగులు చేయగా మధురై కామరాజు వర్సిటీ ఐదు వికెట్లు కోల్పోయి విజయ లక్ష్యాన్నందుకుంది. ఎంజీఆర్ వర్సిటీ మూడు వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేయగా దామోదర్ సంజీవయ్య వర్సిటీ 157 పరుగులకే ఆలౌటైంది.

ఉత్సాహంగా టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్(విశాఖ తూర్పు): గీతం విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న అఖిల భారత స్థాయి అంతర్ విశ్వవిద్యాలయం మహిళా టెన్నిస్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. పంజాబ్, ముంబయి, బెంగళూరు, అన్నా విశ్వవిద్యాలయాల క్రీడాకారులు విజయం సాధించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంపై బెంగళూరు వర్సిటీ 2–0 స్కోరుతో విజయం సాధించగా, బిలాస్‌పూర్ వర్సిటీపై ముంబయి విశ్వవిద్యాలయం 2–0 స్కోరుతో, దుర్గ్ యూనివర్సిటీపై ఎస్.పి.వర్సిటీ 2–0 స్కోరుతో, ముజాఫర్ బి.ఆర్.ఎ.బి.విశ్వవిద్యాలయంపై రోతక్ ఎండీ వర్సిటీ 2–0 స్కోరుతో విజయాన్ని అందుకున్నారు. పంజాబ్‌పై చెన్నై అన్నా వర్సిటీ క్రీడాకారిణి 2–1తో విజయం సాధించింది. రాయపూర్ ఆర్ఎస్‌లు జట్టు రాకపోవడంతో పంజాబ్‌కు, గుజరాత్ క్రీడాకారిణి గైర్హాజరు కావడంతో ఎస్ఆర్ఎం జట్టుకు వాకోవర్ విజయాలు లభించాయి.

ఎన్టీపీసీ సౌత్ రీజియన్ క్రీడా పోటీల ప్రారంభం

పరవాడ(పెందుర్తి): ఎన్టీపీసీ సాధన క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఎన్టీపీసీ సౌత్ రీజియన్ క్రీడా పోటీలను సంస్థ జీజీఎం ఎన్.కె.సిన్హా శనివారం ప్రారంభించారు. క్రికెట్, టెన్నిస్, టెన్నీకాయిట్ తదితర పోటీల్లో వంద మంది క్రీడాకారులు, క్రీడాకారిణులు తలపడుతున్నారు. సౌత్ రీజియన్ క్రీడా పోటీల్లో రామగుండం, కాయంకోలం, కుడిగి, వల్లూరు, హైదరాబాద్, పరవాడ పవర్ ప్లాంట్లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ మేరకు క్రీడాకారులను సంస్థ జీజీఎం సిన్హా పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎన్.కె.పి.రెడ్డి, దీపిక లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు పరిణిత సిన్హా, జనరల్ మేనేజర్లు ఎ.మైతీ, మండల్, సాహు, సరోజి చెల్లూరి పాల్గొన్నారు.


పోటీలు ప్రారంభిస్తున్న ఎన్టీపీసీ అధికారులు

26 నుంచి చదరంగం టోర్నీ

విశాఖ స్పోర్ట్స్: జిల్లాలో గ్రామీణ ప్రాంత చదరంగం ఆటగాళ్లు తమ ఫిడే రేటింగ్‌ను పెంచుకునేందుకు అవకాశం కల్పించే ఉద్దేశంతో జిల్లా చదరంగం సంఘం ప్రత్యేక టోర్నీ నిర్వహించనుంది. ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు శ్రీగురుకుల్ ఫిడే రేటింగ్ టోర్నీ పేరిట విశాఖలో జరగనుంది. జిల్లా, రాష్ట్ర ఫిడే రేటింగ్ ఆటగాళ్లు ఈ టోర్నీలో తలపడనున్నారని సంఘం కార్యదర్శి సిహెచ్.రమేష్ తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 73864 70646లో సంప్రదించవచ్చన్నారు.

సింహాద్రి అప్పన్నకు విశేష పూజ


కప్పస్తంభానికి మొక్కుకుంటున్న జస్టిస్ భాస్కరన్ దంపతులు


ఆలయంలో ఇటలీ దేశస్తులు


అప్పన్న ఆలయంలో కోటి


ఏర్పాటు చేసిన వేదిక


పూజలో పాల్గొన్న శ్రీనృసింహ దీక్షాధారులు

సింహాచలం(పెందుర్తి): శ్రీనృసింహ దీక్షాధారులతో శనివారం రాత్రి సింహాచలంలోని తొలిపావంచా వద్దనున్న ఖాళీ ప్రదేశంలో సింహాద్రి అప్పన్నకు వేపగుంటకు చెందిన వ్యాపారవేత్త గనిశెట్టి సూరిబాబు విశేష పూజ నిర్వహించారు. చందన పెరుమాళ్ల పీఠం గురుస్వామి సానబోయిన రాజు ఈ పూజను భక్తిశ్రద్ధలతో జరిపారు. అప్పన్న, గోదాదేవి, లక్ష్మీదేవి అమ్మవార్ల చిత్రపటాలతో వేదికను విశేషంగా తీర్చిదిద్దారు. లక్ష్మీ అష్టోత్తరం, గోదా అష్టోత్తరం, లక్ష్మీనృసింహస్వామి అష్టోత్తరం పూజలను ఘనంగా నిర్వహించారు. విశాఖ వ్యాప్తంగా 1500 మంది వరకు చందన దీక్షాధారులు ఈ పూజలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున స్వామివారి కీర్తనలు ఆలపించారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర అటవీశాఖ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ కె.మల్లిఖార్జునరావు(ఐఎఫ్ఎస్), సీసీఎఫ్ రాహుల్ పాండే(ఐఎఫ్ఎస్), యూపీఎస్సీ అండర్ సెక్రటరీ పుష్పలత తదితరులు స్వామిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. సింహాద్రి అప్పన్నను చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.భాస్కరన్ సతీసమేతంగా వచ్చి దర్శించుకున్నారు. అలాగే సినీ సంగీత దర్శకుడు కోటి కూడా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరంతా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని అంతరాలయంలో అష్టోత్తరం పూజ నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో కుంకుమార్చన జరిపారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రముఖులకు స్వామి ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

అప్పన్నను దర్శించుకున్న ఇటలీ దేశస్తులు

శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామిని ఇటలీ దేశస్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయానికి వచ్చిన వీరంతా ఆలయ కట్టడాలు, శిల్పసంపదను తనివితీరా ఆశ్వాదించారు.

సింహగిరిపై బుల్లితెర, సినీ నటీమణుల సందడి


సింహగిరిపై ఆలయ ప్రాంగణంలో హరిత, రవళి

సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామిని బుల్లితెర నటి హరిత, సినీనటి రవళి(వీరిద్దరూ అక్కాచెల్లెళ్లు) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రవళి తన రెండో కుమార్తెకు స్వామి సన్నిధిలో అన్నప్రాశన చేశారు. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్నానని ఆమె తెలిపారు. హరిత మాట్లాడుతూ సింహాద్రి అప్పన్న దర్శనం చేసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం జీటీవీలో ప్రసారమవుతున్న ముద్ద మందారం, నాకోడలు బంగారం, మాటీవీలో కుంకుమ పువ్వు సీరియళ్లలో నటిస్తున్నట్టు చెప్పారు. మంచి పాత్రలు వస్తే సినిమాల్లో కూడా నటిస్తానన్నారు.

సాంకేతికంగా ఎదగాలి


డైట్ ఉత్సవ్‌లో పాల్గొన్న విద్యార్థులు

అనకాపల్లి: మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ అర్థర్ కాటన్‌లను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మంచి ఇంజినీర్లుగా గుర్తింపు తెచ్చుకోవాలని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. పట్టణంలోని డైట్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న డైట్ ఉత్సవ్‌లో భాగంగా శనివారం జరిగిన ముగింపు కార్యక్రమల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అయ్యన్నపాత్రు డు మాట్లాడుతూ విద్యార్థులు స్మార్ట్‌గా.. స్ట్రాంగ్‌గా ఉండాలన్నారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సివిల్ బ్లాక్‌ను, డిజిటల్ క్యాంపస్ సాఫ్ట్‌వేర్‌ని మంత్రి ప్రారంభించారు. సివిల్ బ్లాక్‌లోని సాయిల్ టెస్టింగ్, బ్రిక్ టెస్టింగ్, మెటీరియల్ టెస్టింగ్‌కు సంబంధించిన అధునాతన పరికరాలను మంత్రి ఆసక్తిగా తిలకించారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్, వైస్ ప్రిన్సిపాల్ కె.అమరేంద్ర తదితరులు మాట్లాడారు. కళాశాల డీన్ (అడ్మిన్) కె. రామారావు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడి పందాలపై దాడి

ఆరిలోవ(విశాఖ తూర్పు): ఆరిలోవ పోలీసులు శనివారం కోడి పందాలపై దాడి చేశారు. మూడో వార్డు పరిధి బి.ఎన్.ఆర్.నగర్ కొండ కింద విమ్స్ ఆస్పత్రి వెనక కొందరు గుట్టుగా కోడి పందాలు నిర్వహిస్తున్నారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఆరిలోవ ఎస్ఐ శ్యామలరావు, సిబ్బంది మఫ్టీలో వెళ్లారు. వారిని గుర్తించిన పందెంరాయుళ్లు అక్కడి నుంచి పారిపోయారు. రెండు పందెం కోళ్లతో పాటు ఆరిలోవ ప్రాంతానికి చెందిన షేక్ కలీల్, షేక్ మస్తాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.4750 నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

సాక్షి
విశాఖ సిటీ | ఆదివారం | జనవరి | 7 | 2018
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం
15

Portal Updates:
www.sakshieducation.com
➔ TS TRT 2017 SGT Exam: 6 Online Practice Tests
➔ Download GATE 2018 Exam Admit Card now
➔ Current Affairs 2017 PDFs Available on e-store

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..vidya@sakshi.com

What is balanced chemical equation?



A.V. Sudhakar
Subject Expert,
DNR ZP Boys High School,
Podalakur, Nellore

CHEMICAL REACTIONS AND EQUATIONS

Study Plan: Chemical Reactions and Equations is one of the most important chapter in tenth class. There is a chance of asking one '4' marks question, one '2' marks question and some bits from this chapter in the public exam. Student need to develop complete understanding important topics in this chapter.

Important topics in this chapter:

Types of equation - Balanced chemical equation. Types of chemical reactions - Examples, Oxidation - Reduction - Redox reactions, corrosion, Rancidity prevention of corrosion and Rancidity, Electrolysis.

Key Points

1. **Reactants:** The substances which undergo chemical change in the reaction are called reactants.
2. **Products:** The new substances formed in a chemical reaction are called products.
3. **Chemical Equation:** Describing a chemical reaction using least possible words or symbols is called a chemical equation.
4. **Balanced reaction:** A chemical equation in which the number of atoms of different elements on the reactants side are same as these on product side is called balanced reaction.
5. **Exothermic reaction:** Reaction in which heat energy is liberated by the reactants is called exothermic reactions.
6. **Endothermic reaction:** Reaction in which heat energy is absorbed by the reactions is called endothermic reaction.
7. **Chemical Combination:** Those reactions in which two or more substances combine to form a single substances are called combination reaction.
8. **Chemical Decomposition:** Those reactions in which a compound splits up into two or more simple substances are known as decomposition reactions.
9. **Chemical displacement:** Those reactions in which one element takes the place of another element in a compound are known as displacement reaction.
10. **Chemical double displacement:** Those reactions in which two compounds react by an exchange of ions to form two new compounds are called double displacement reaction.
11. **Oxidation:** The reaction in which the addition of Oxygen to a substance(or) removal of hydrogen is called oxidation.
12. **Reduction:** The reaction in which addition of hydrogen (or) removal of oxygen is called reduction.
13. **Corrosion:** If metals are exposed to moisture acids etc they tarnish due to the formation of respective metal oxide on their surface. This process is called corrosion.
14. **Rancidity:** Oxidizing food materials and losing their smell and taste is called rancidity.
15. **Antioxidants:** The substances which prevent oxidation of food is called Antioxidants

IMPORTANT QUESTIONS

1. What is balanced chemical equation? Why should chemical equations be balanced.

A. A Chemical Equation is said to be balanced, when the number of atoms of each element is same on both reactants side and product side. Chemical equations should be balanced to satisfy law of conservation of mass which says that mass is conserved during a chemical reactions.

2. Write the balanced chemical equation for the following and identify type of reaction in each case.

a) $\text{Calcium hydroxide}_{(aq)} + \text{Nitric acid}_{(aq)} \rightarrow \text{Water}_{(\ell)} + \text{Calcium nitrate}_{(aq)}$

A. $Ca(OH)_{2(aq)} + 2HNO_{3(aq)} \rightarrow 2H_2O_{(\ell)} + Ca(NO_3)_{2(aq)}$

Double displacement reaction.

b) $\text{Magnesium}_{(s)} + \text{Iodine}_{(g)} \rightarrow \text{Magnesium Iodide}_{(s)}$

A. $Mg_{(s)} + I_{2(g)} \longrightarrow MgI_{2(s)}$

Chemical combination Reaction.

c) $\text{Magnesium}_{(s)} + \text{Hydrochloric acid}_{(aq)} \longrightarrow \text{Magnesium Chloride}_{(aq)} + \text{Hydrogen}_{(g)}$

A. $Mg_{(s)} + 2HCl_{(aq)} \rightarrow MgCl_{2(aq)} + H_{2(g)}\uparrow$

Chemical displacement Reaction

d) $\text{Zinc}_{(s)} + \text{Calcium Chloride}_{(aq)} \longrightarrow \text{Zinc chloride}_{(aq)} + \text{Calcium}_{(s)}$

$Zn_{(s)} + CaCl_{(ag)} \longrightarrow ZnCl_{2(aq)} + Ca_{(s)}$

Chemical displacement Reaction

3. What do you mean by corrosion? How can you pervert it ?

A. **Corrosion:** When some metals are exposed to moisture, acids etc. They tarnish due to the formation of respective metal oxide on their surface this process is called corrosion.

Ex: i) The black coating on silver.

ii) Green coating on copper.

Corrosion can be prevented or atleast minimized by shielding the metal surface from oxygen and moisture.

It can be prevented by painting, oiling, greasing galvanizing, chrome plating (or) making alloys.

10th Class Special
Physical Science (EM)

4. Explain Rancidity.

A. When food materials containing fats or oils are exposed to air for long time, it gives bad odour. This phenomenon is called rancidity. Rancidity is an oxidation reaction. Hence Rancidity can be prevented by adding antioxidants like vitamin 'C' and Vitamin E. Keeping food in air tight containers helps to slow down oxidation process.

5. Name the reactions taking place in the presence of Sunlight.

A. Decomposition reaction occurs in presence of sunlight and such reactions are called photochemical reactions.

Ex:

1. $2AgBr \xrightarrow{\text{Sunlight}} 2Ag_{(s)} + Br_{2(g)}$
2. $H_{2(g)} + Cl_{2(g)} \xrightarrow{\text{Sunlight}} 2HCl$
3. $6CO_2 + 6H_2O \xrightarrow{\text{Sunlight}} C_6H_{12}O_6 + 6O_2$

6. Give two examples for oxidation - reduction reaction. The reaction in which both oxidation and reduction takes place is called oxidation - reduction (or) redox reactions. If one reactant gets oxidized the other gets reduced.

A. 1. $MnO_2 + 4HCl \rightarrow MnCl_2 + 2H_2O + Cl_2$ Here manganese is reduced. Hydrogen is Oxidize.

2. $Fe_2O_3 + Al \longrightarrow Al_2O_3 + 2Fe$ Here Ferrous is reduced Aluminum is Oxidize.

7. What is Galvanizing?

A. Galvanizing is a method of protecting iron from rusting by coating them a thin layer of zinc.

8. What is an alloy ? Give one example.

A. A metallic substance made by mixing and fusing two or more metals or a metal and a non metal to obtain desirable qualities as hardness lightness and strength is known as alloy.

Ex: Brass, Bronze and Steal.

9. What do you mean by precipitation reaction.

A. The reaction in which an insoluble solid called precipitate is formed that separate from the solution is called a precipitate reaction

Ex. Sodium sulphate reacts with barium chloride to give white precipitate barium sulphte and sodiumchloride.


$Na_2SO_4 + BaCl_2 \rightarrow BaSO_4 \downarrow + 2NaCl$
(Precipitate)

10. What are antioxidants?

A. The substances which prevent oxidation are called antioxidants.

11. Draw the diagram of Electrolysis of water and table the parts.

A.



Electrolysis of water

Bits

1. The decomposition of vegetables into compost in an example of ______ reaction *(Oxidation (or) Fermentation)*
2. The chemical reactions in which energy is absorbed to form a new compound is called _____ *(Endothermic reaction)*
3. The reaction $2N_2O \rightarrow 2N_2 + O_2$ is an example for______reaction. *(Decomposition)*
4. The reaction $Ca + 2H_2O \rightarrow Ca(OH)_2 + H_2$ is an example for ___reaction. *(displacement)*
5. Chemical formula for rust is _______ ($FeO_3.XH_2O$)
6. Flush bags of chips with ____ gas to prevent the chips from getting oxidized. (Nitrogen)
7. Match the following.
   1. Double displacement reaction
   2. Displacement reaction
   3. Decomposition reaction
   4. Combination reaction
   5. Redox reaction

   a) $CaCO_3 \xrightarrow{\text{heat}} Cao + CO_2$
   b) $Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$
   c) $NaCl + AgNO_3 \rightarrow AgCl + NaNO_3$
   d) $2PbO + C \rightarrow 2Pb + CO_2$
   e) $H_2 + I_2 \rightarrow 2HI$

A: 1-c; 2-b; 3-a; 4-e; 5-d



(Dwaraka) https://t.me/telugudailynews

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find
GENERAL ESSAYS, GENERAL KNOWLEDGE AND JOBS
www.sakshieducation.com
సాక్షి SAKSHI EDUCATION



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

కళాభారతిలో భక్తి సుధా సాగరం



సామూహిక సంకీర్తనలు ఆలపిస్తున్న సంగీతప్రియులు

విశాఖ కల్చరల్ : త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా సామూహిక సంకీర్తనలతో కళాభారతి ఆడిటోరియం పులకించింది. త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ రజతోత్సవాలను పురస్కరించుకొని కళాభారతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సంగీతోత్సవాలలో భక్తిగాన వాహిని పొంగులెత్తింది. త్యాగయ్య కీర్తనలతో వేదిక ప్రతిధ్వనించింది. ఈ సందర్భంగా పలువురు సంగీత విద్వాంసులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ సంగీత సాహిత్యాల ఔన్నత్యాన్ని చాటిచెప్పిన త్యాగరాజ స్వామిని స్మరించుకోవడం భారతీయుల ధర్మమని చెప్పారు. ఉదయం ఏడున్నరకు వీఎండీఏ క్యాదర్శి జీఆర్‌కె ప్రసాద్ త్యాగరాజ వేషధారణలో ఆయన చిత్రపటంతో, త్యాగరాజస్వామి ప్రతిమలతో, అశేష భక్తులు వెంటరాగా పిఠాపురం కాలనీ పురవీధులలో సంచరించారు. త్యాగరాజస్వామి పంచరత్న కృతులను ఆలపిస్తూ ఊరేగారు. సాయంత్రం పెద్ద సంఖ్యలో కళాకారులు త్యాగరాజ కీర్తనలతో స్వామిని ఆరాధించారు.

నేడు వైజాగ్ పింక్ రన్



మాట్లాడుతున్న మిలింద్ సోమన్

విశాఖసిటీ:మహిళల ఆరోగ్యం, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు వైజాగ్ పింక్ రన్ పేరుతో ఆదివారం పరుగు పందెం నిర్వహించనున్నారు. బాలీవుడ్ నటుడు మిలింద్ సోమన్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న ఈ రన్‌లో సుమారు 3 వేల మంది మహిళలు, విద్యార్థినులు పాల్గొననున్నారు. దేశంలో రోజురోజుకీ బ్రెస్ట్ క్యాన్సర్ కేసులు పెరిగిపోతున్న తరుణంలో మహిళలకు ఈ వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించడం ఆవశ్యమని మిలింద్ సోమన్ శనివారం ఓ హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. అందుకే దేశవ్యాప్తంగా ఈ తరహా ర్యాలీలు, రన్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. వారంలో 4 గంటల పాటు వ్యాయామం చేస్తే రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని సూచించారు. ఈ తరహా సమాచారాన్ని ఈ పింక్ ర్యాలీలో పాల్గొనే మహిళలకు అందజేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తనిష్క్ షోరూం అధినేత రాణా ఉప్పలపాటి సహకారం అందిస్తున్నారు. పింక్ ర్యాలీ ద్వారా వచ్చే ఆదాయాన్ని యునైటెడ్ సిస్టర్స్ ఫౌండేషన్, సన్‌ఫ్లవర్ స్పెషల్ స్కూల్‌కు విరాళంగా అందజేయనున్నారు.

నగరంలో నేడు

- ఉదయం 7 గంటలకు బీచ్ రోడ్డు కురుసుర సబ్‌మెరైన్ వద్ద బ్యాంకింగ్ రంగ సంస్కరణలకు నిరసనగా సంతకాల సేకరణ,
- అనంతరం 8 గంటలకు ఎంవీపీ రైతు బజార్ వద్ద సంతకాల సేకరణ
- 11 గంటలకు వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో కేంద్ర మాజీ మంత్రి పి.శివశంకరరావు స్మారకోపన్యాసం
- సాయంత్రం 4.30 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వినియోగదారుల సంఘం ప్రమాణ స్వీకారం
- 5.30 గంటలకు ఆశీలుమెట్ట వేమన మందిరంలో బాడీ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలు
- 6 గంటలకు హోటల్ మేఘాలయలో రోటరీ గవర్నర్ సమావేశం

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,760
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	28,200
వెండి కిలో ధర	39,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	400.00
విజయనగరం	404.00
శ్రీకాకుళం	404.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





2 కంట్రీస్ : జ్యోతి: విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00, 2.30, 6.15,9.30, **వీమ్యాక్స్** స్క్రీన్–3,11.00, 2.30, 6.30, 9.30, **శ్రీరామా** : విశాఖపట్నం 2552445, 11.00, 2.45, 6.15, 9.30, **సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్**

ప్రాజెక్ట్ జెడ్ : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562 480, 11.00, 2.30, 6.30, 9.15,

ఒక్క క్షణం : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00, **కిన్నెర** : మద్దిల పాలెం: 6525600, 11.00, 2.30, 6.15,9.45, **మ్యాక్స్** స్క్రీన్–1,11.00, 2.30, 6.15, 9.45,

Hello(అఖిల్) : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, **ఊర్వశి** : కంచరపాలెం, 10.45, 1.45, 5.45, 9.00, **శ్రీవెంకటేశ్వర** : విశాఖపట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, **సంగం** : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,**సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్**

Tiger (zinda Hai) : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00,**రమాదేవి** : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30, 3.00, 6.45, 10.00,

MCA : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1 (104 ఏరియా) ఫోన్: 2558658, 10.45, 2.00, 5.35. 8.40, **కామేశ్వరి** : మద్దిల పాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, **జగదాంబ** : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00,**మ్యాక్స్** స్క్రీన్–2,11.00, 2.30, 6.15, 9.45, **శ్రీకన్య** విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30, **చిత్రాలయ ఐనాక్స్, వరుణ్, సీఎంఆర్,**

లచ్చి : వెంకటేశ్వర : ఫోన్: 2565566, 11.00, 2.30, 6.15, 9.30,

నీ ప్రేమమే నా ప్రాణం : గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30,

జవాన్ : పరమేశ్వరి : కంచరపాలెం 10.30, 1.45, 5.40, 8.45.

ఉన్నది ఒకటే జిందగీ : శరత్ విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45,

రాజా ది గ్రేట్ : శ్రీకాంతి : 11.00, 2.45, 6.15, 9.30.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి. **సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

- సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
- వసంతోత్సవం – ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

28.7°/18.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్



హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

(Dwaraka) https://t.me/telugudailynews

కలిసొచ్చిన అదృష్టం

'సాక్షి' సంబరాల్లో లక్ష విజేత రెడ్డి • గాజువాక వైభవ్ జ్యూయలర్స్‌లో డ్రా



లక్కీ డ్రా విజేతను ప్రకటిస్తున్న డాక్టర్ గొర్లె సత్యనారాయణ తదితరులు

గాజువాక : 'సాక్షి'–వైభవ్ జ్యూయలర్స్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న పండుగ సంబరాల్లో భాగంగా 14వ రోజు లక్కీ డ్రాలో లక్ష రూపాయల బంపర్ బహుమతి రెడ్డి అనే వ్యక్తిని వరించింది. ఆయన వైభవ్ జ్యూయలర్స్ నగలను కొనుగోలు చేశారు. 'సాక్షి' ఎంపిక చేసిన షోరూమ్‌లలో కొనుగోలు చేసిన వినియోగదారుల కూపన్లకు గాజువాక వైభవ్ జ్యూయలర్స్ షోరూమ్‌లో శనివారం డ్రా నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ గొర్లె సత్యనారాయణ డ్రా తీసి విజేతను ప్రకటించారు. రెడ్డి (కూపన్ నంబర్ 043118)కు ఈ డ్రాలో బంపర్ బహుమతి పలకడంతో 'సాక్షి' రీజనల్ మేనేజర్ అరుణ్ కుమార్ ఫోన్ చేసి ఆ విషయాన్ని ఆయనకు తెలిపారు. లక్ష రూపాయల బహుమతితోపాటు కొనుగోలుదారుల చేతుల మీదుగా కన్సొలేషన్ బహుమతులకు డ్రా తీశారు. కార్యక్రమంలో వైభవ్ జ్యూయలర్స్ సేల్స్ మేనేజర్ కె.సత్య, 13వ రోజు లక్కీ డ్రా విజేత వై.ఉమాశం కర్, 'సాక్షి' ప్రకటనల విభాగం డెప్యూటీ మేనేజర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు వీరే

పండుగ సంబరాల్లో భాగంగా వివిధ షోరూమ్‌లలో షాపింగ్ చేసిన మరో ఆరుగురు కొనుగోలుదారులు కన్సొలేషన్ బహుమతులను గెలుచుకున్నారు. వారు

01. స్వాతి (సత్యం కంప్యూటెక్)
02. ఎస్.మంగరాజు (వైభవ్ జ్యూయలర్స్)
03. ఎం.సంజయ్‌కుమార్ (వైభవ్ జ్యూయలర్స్)
04. ఎం.గౌతమి (లక్కీ షాపింగ్ మాల్)
05. శ్రీదేవి రెడ్డి (లక్కీ షాపింగ్ మాల్)
06. యు.సత్యనారాయణ (లక్కీ షాపింగ్ మాల్)

నేడు మూడు డ్రాలు

'సాక్షి' పండుగ సంబరాల్లో భాగంగా సీతమ్మధారలో గల సిరివెంకటేశ్వర డెవలపర్స్‌లో ఆదివారం సాయంత్రం 4 గంటలకు లక్ష రూపాయల మొదటి బహుమతికి, ఆరు కన్సొలేషన్ బహుమతులకు డ్రా తీస్తారు. మొదటి స్పెషల్ డ్రాను సాయంత్రం 4.30 గంటలకు ద్వారకానగర్‌లో గల వైభవ్ జ్యూయ లర్స్‌లో తీయబోతున్నారు. ఈ డ్రాలో విజేతకు వైష్ణవి ఆటోమొబైల్స్ సంస్థ నుంచి యమహా పాసినోను అందించనున్నారు. ఆదివారం సాయంత్రం ఐదున్నరకు పోతిన మల్లయ్యపాలెంలో గల మ్యాంగో హ్యూండాయ్‌లో రెండో స్పెషల్ డ్రా తీస్తారు. ఈ డ్రాలో విజేతకు ఆలివ్ టీవీఎస్ నుంచి టీవీఎస్ స్పోర్ట్ ద్విచక్ర వాహనం బహుమతిగా లభిస్తుంది.

సామాన్యులకు లక్షాధికారి ఛాన్స్



సాక్షి నిర్వహించిన పండుగ సంబరాలవల్ల సామాన్యులకు కూడా లక్షాధికారయ్యే అవకాశం లభించడం అభినందనీయం. రోజుకొకరికి లక్ష రూపాయల చొప్పున 15 రోజులకు రూ.15 లక్షలను వినియోగదారులకు ఇవ్వడం మంచి పరిణామం. దీనివల్ల అందరికీ మేలు కలుగుతుంది. ఇందుకు 'సాక్షి'ని అభినందిస్తున్నాను.

– **డాక్టర్ గొర్లె సత్యనారాయణ,** పిల్లల వైద్య నిపుణుడు, గాజువాక.

కొనుగోలుదారులకు పండుగే



'సాక్షి'తో కలిసి నిర్వహించిన ఈ పండుగ సంబరాలు మాకు, మా కస్టమర్లకు ఆనందాన్నిచ్చాయి. మా కొనుగోలుదార్లలో చాలామందికి లక్ష రూపాయల బహుమతులు, కన్సొలేషన్ బహుమతులు లభించాయి. ఇది మాకెంతో సంతోషాన్నిచ్చింది. సంబరాల కాలంలో మా షోరూమ్‌లకు, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ఇతర షోరూమ్‌లకు కూడా మంచి ఆదరణ లభించింది.

– **కె.సత్య,** సేల్స్ మేనేజర్, వైభవ్ జ్యూయలర్స్.

చాలా సంతోషంగా ఉంది



13వ రోజు డ్రాలో నాకు లక్ష రూపాయల బంపర్ బహుమతి లభించడం చాలా సంతోషంగా ఉంది. నాకు లక్ష రూపాయల బహుమతి పలికనట్టు ఫోన్‌లో చెప్పగానే తొలుత ఆశ్చర్యపోయాను. స్వీట్లు కొనుగోలు చేసిన నాకు లక్ష రూపాయలు లభించడం నిజమైన సంక్రాంతి పండుగే. 'సాక్షి'కి ధన్యవాదాలు.

– **వై.ఉమాశంకర్,** 13వ రోజు డ్రా విజేత

అప్పన్నకు అపురూప కానుక



హృదయలక్ష్మీ హారాన్ని ఈవో రామచంద్ర మోహన్‌కు అందిస్తున్న దొడ్డి కిరణ్ దంపతులు, చిత్రంలో వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, వైభవ్ జ్యూయలర్స్ అధినేత మల్లికా మనోజ్

- హృదయలక్ష్మీ హారం సమర్పణ
- అద్భుత రూపం.. సంప్రదాయానికి ప్రతిరూపం

సింహాచలం(పెందుర్తి): సింహాద్రి అప్పన్నకు శనివారం వైఎస్సార్ సీపీ 66వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ బంగారు హృదయ లక్ష్మీ హారా న్ని బహూకరించారు. రూ.31 లక్షలు విలువ చేసే సుమారు 900 గ్రాములతో ఈ హారాన్ని తయారు చేయించారు. గోపాలపట్నం సమీప కొత్తపాలెంలోని తన స్వగృహం నుంచి ఐదు వందల మంది కుటుంబ సభ్యులు, సన్నిహితులు, పార్టీ శ్రేణులతో సింహగిరికి పాదయాత్రగా కిరణ్ దంపతులు తరలివచ్చారు. అంతరాలయంలో అష్టోత్తరం పూజ నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో కుంకుమార్చన జరిపారు. అనంతరం దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్‌కు హృదయలక్ష్మీ హారాన్ని అందజేశారు. కిరణ్‌కు వేద ఆశీర్వచనాన్ని ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి గోపాలకృష్ణమాచార్యులు, అలంకారి కర్రి సీతారామాచార్యులు అందజేశారు. కార్యక్రమంలో వైభవ్ జ్యూయలర్స్ అధినేత మల్లికా మనోజ్ గ్రంధి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, పార్టీ 72వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, శ్రీనృసింహ దీక్షధారులు, పాల్గొన్నారు. కొత్తపాలెం నుంచి సింహాచలం వరకు జరిగిన పాదయాత్రలో తప్పెటగుళ్లు, గరిడీలు, నృత్యాలు, పలు వేషధారణలు ఆకట్టుకున్నాయి. అప్పన్న స్వామికి బంగారు హారాన్ని బహూకరించడం ఆ స్వామి తనకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని దాత దొడ్డి కిరణ్ ఈ సందర్భంగా చెప్పారు.

వైభవ్‌లో తయారీ: హృదయలక్ష్మి లాకెట్‌ను నగరంలోని ద్వారకానగర్‌లో గల వైభవ్ జ్యూయలర్స్‌లో తయారు చేయడం విశేషం. 14వ శతాబ్దంలో చోళ రాజులు బహూకరించిన ఆభరణానికి దీటుగా 721 గ్రాముల బంగారంతో ఈ లాకెట్ చెయిన్‌ను తయారుచేశారు.

ఇగ్నోలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

గాజువాక: ఇగ్నోలో వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 31 వరకు గడువును పొడిగించినట్టు ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలోని స్పెషల్ స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ ఎస్.వి.కృష్ణ తెలిపారు. పీజీ, యూజీ, డిప్లమో, పీజీ డిప్లమో, సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ఉందన్నారు.

వైజాగ్ డిజైన్ మెరుపు.. ఆసీస్ బ్యూటీ మైమరపు!



సొగసుల 'వల'దర్'!



వలదర్‌తో సౌమ్య, భవ్య

- ఆకట్టుకున్న విశాఖ సిస్టర్స్ డిజైన్
- ఆస్ట్రేలియా ముద్దుగుమ్మకు ఇంపైన ఫ్యాషన్
- సహజ వర్ణాల సొబగులు.. ఇద్దరి సృజనకూ ప్రశంసలు

మద్దిలపాలెం(వివిశాఖ తూర్పు): తాకితే మాసిపోయేంత నాజూకుగా ఉన్న అందం ఆ ముద్దుగుమ్మ సొంతం. ఆ అపురూప లావణ్యానికి మరింత సోయగం అద్దింది విశాఖలో రూపుదిద్దుకున్న ప్రత్యేక వస్త్రం. ఆ డిజైన్‌ను తీర్చిదిద్దినది విశాఖకు చెందిన ఇద్దరు అక్కచెల్లెళ్లు కావడం విశేషం. అంతే.. ఆ డ్రెస్‌ను చూసిన ఆస్ట్రేలియా బ్యూటీ క్వీన్ వలదర్ తెగ మురిసి పోయింది. తనకు ఎంతో నచ్చిన డిజైన్ తయారు చేసిన చెరుకూరి సౌమ్య, భవ్యలను ఆకాశానికి ఎత్తేసింది. వైజాగ్‌లో ఓ సోషల్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన మిస్ వర్డల్ ఆస్ట్రేలియా 2017, మిస్ గ్లోబల్ 2014 ఎస్మా వలదర్, విశాఖలోని కాస్ట్యూమ్ డిజైనర్స్ సౌమ్య, భవ్య తీర్చిదిద్దిన మెడ్రన్ వస్త్రాలతో ఫిదా అయింది. సహజసిద్ధమైన రంగులతో చక్కగా డిజైన్ చేసిన వస్త్రాలు చూసి ఉప్పొంగిపోయింది. ఎంవీపీ కాలనీలోని చెరుకూరి రంగనాథ్ ఇంటి వెళ్లిన ఆమె ఆయన కుమార్తెలు డిజైన్ చేసిన దుస్తులు భలేగా ఉన్నాయని కితాబిచ్చింది. వీటిని ఓ ఫ్యాషన్ షోలో వేసుకుని వయ్యారాలు ఒలకబోసింది. ఈ సందర్భంగా సౌమ్య, భవ్య 'సాక్షి'తో మాట్లాడుతూ తాము తయారు చేసిన ఎనిమిది రకాల డిజైన్స్ వలదర్‌కు నచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వర్ణాలతో, సంప్రదాయబద్ధంగా డిజైన్ చేయడమే తమ ప్రత్యేకతని చెప్పారు. సౌమ్య లేబుల్, భవ్య ఫ్లోనీ పేరిట డిజైనింగ్ సంస్థలను ఏర్పాటు చేశామని, మహిళలకు ఉపాధి కల్పించడమే తమ ఆశయమని చెప్పారు.

సాక్షి పండుగ సంబరాలు
06-01-2018న జరిగిన డ్రా విజేతలు
7వ సాక్షి పండుగ సంబరాలు 23 డిసెంబర్ 2017 నుంచి 6 జనవరి 2018 వరకు
స్థలం : వైభవ్ జ్యూయలర్స్, గాజువాక
(తేది : 06-01-2018)

బహుమతి	కూపన్‌నెం.	విజేత పేరు	కొనుగోలు చేసిన షోరూం
మొదటి రూ॥ లక్ష విజేత	043118	Reddy	Vaibhav Jewellers
కన్సొలేషన్ బహుమతులు			
మొదటి బహుమతి	077609	Swathi	Sri Satyam Computers
రెండవ బహుమతి	014877	S. Mangaraj	Vaibhav Jewellers
మూడవ బహుమతి	014982	M. Sanjaykumar Naidu	Vaibhav Jewellers
నాల్గవ బహుమతి	048213	M. Gowthami	Lucky Shopping Mall
ఐదవ బహుమతి	049159	Sridevi Reddy	Lucky Shopping Mall
ఆరవ బహుమతి	051878	U. Satyanarayana	Lucky Shopping Mall

డ్రా వివరాలకు సంప్రదించండి : 9912220762

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు



పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..



చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.




ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..

• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ



• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్చాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్చాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్ప యాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకముందు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.